నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 26 ఫిబ్రవరి 2023

విజేతలకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-ములుగు

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ములుగులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. రెండో సంవత్సరం విద్యార్థులకు శనివారం మొదటి సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. దాత జుబేర్ పాషా ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు కాలేజీ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డితో కలిసి బహుతులు అందజేశారు. 9.5 వచ్చిన విద్యార్థికి రూ.10 వేలు అందజేస్తానని పాషా తెలిపారు. జుబేర్ పాషాని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గోపాల్, గోవర్ధన్, లక్ష్మి అర్చన, శ్రీనివాస్, నరేష్, విజయలక్ష్మి, అశోక్, భూపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి



నవతెలంగాణ-జోగిపేట

కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని, పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ అన్నారు. ప్రజా పోరు రథ యాత్రను గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఫిబ్రవరి 1న విశాఖపట్నం బీ.ఆర్ అంబేద్కర్ భవన్ నుండి ప్రారంభమవుతుందని.. శనివారం జోగిపేట పట్టణానికి చేరుకుంటుందన్నారు. అందోలులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత, బహుజన సంఘాల నాయకులు దుర్గయ్య, బాన్దవ్, మల్లన్న, సంజీవయ్య, గోపాల్, మోహన్,దేవదాస్,సంతోష్ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడం, నూతన పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం సమాజం హర్షించదగ్గ విషయం అన్నారు. కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి తమ ఎంపీలు పార్లమెంట్లో మాట్లాడేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని చర్చిలో ప్రార్థనలు



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్ర హైడ్లూమ్ కార్పొరేషన్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ ఆరోగ్యం మెరుగుపడాలని పీఎస్ఎంఎల్ కాలనీ చర్చిలో బీఆర్ఎస్ నాయకులు కర్రీ రవి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ ప్రార్థనల్లో స్థానిక పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింతగోపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న. కౌన్సిలర్లు సభ్యులు పిల్లోడి విశ్వనాథం, చౌదరి ప్రకాష్, సత్యం గౌడ, కోఆప్షన్ సభ్యులు కలీం పటేల్‌లు పాల్గొన్నారు. చింతప్రభాకర్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకుని మళ్లీ రాజకీయ ప్రస్థానంలో తనదైన శైలిలో ముద్ర వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ జాన్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చిత్తు కాగితాలు ఏరుకుంటూ.. గుట్టుగా చోరీలు



నవతెలంగాణ-జోగిపేట

రోడ్లపై పడి ఉన్న చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు ఏరుకుంటూ.. ఓ మహిళా దొంగల ముఠా గుట్టుగా దొంగతనాలకు పాల్పడుతున్నది. సంకకు ప్లాస్టిక్ కవర్లు వేసుకొని గల్లీలలో తిరుగుతూ తాళం వేసిన ఇండ్లను వారు దోచుకుంటున్నారు. జోగిపేట పట్టణంలో ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనం జరగ్గా.. సీసీ కెమెరాలను పరిశీలించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట పట్టణంలోని 13వ వార్డుకు చెందిన కాసాల రాజేశ్వర్ ఈనెల 23(గురువారం)న బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యం కోసమని ఇంటికి తాళం వేసి కుటుంబ సమేతంగా సంగారెడ్డికి వెళ్లాడు. శుక్రవారం రాత్రికి రాజేశ్వర్ కుటుంబం ఇంటికి చేరుకుంది. అయితే బీరువాలో ఉండాల్సిన చేతివాచ్ బాక్సు బయట ఉండడంతో అనుమానం వచ్చి.. శనివారం ఉదయం బీరువాను పరిశీలించారు. అందులో ఉండాల్సిన సుమారుగా 7 తులాల బంగారు అభరణాలు, రూ.80 వేల నగదు, 22 తులాల పట్టగొలుసులు అపహరణకు గురైనట్టు గుర్తించారు. దీంతో ఆరుబయట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించగా.. గురువారం నాడు మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో చెత్త ఏరుకునే ముగ్గురు మహిళలు చాకచక్యంగా తాళాన్ని తీసి ఇంట్లోకి చొరబడడం సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. బీరువా తాళాన్ని తీసి.. బంగారు, వెండి ఆభరణాలతోపాటు నగదును కూడా ఎత్తుకెళ్లారు. అనంతరం యథావిధిగా ఇంటికి తాళం వేసి అక్కడినుంచి ఉడాయించారు. ఈ విషయంపై బాధితుడు రాజేశ్వర్ జోగిపేట పోలీసులను ఆశ్రయించి, ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు విచారణను ప్రారంభించారు. పట్టపగలే మహిళలు దొంగతనానికి పాల్పడడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

మన కాలేజీలు సేఫా!



- యాంటీ ర్యాగింగ్ సెల్స్ నామమాత్రమే
- నాలుగు మెడికల్.. పదుల సంఖ్యలో ఇంజినీరింగ్ కళాశాలలు
- ఐఐటీ హైదరాబాద్, గీతం యూనివర్సిటీ, జేఎన్‌టీయూ క్యాంపస్
- పేరుకే కౌన్సింగ్ సెంటర్స్, అవగాహనపై అశ్రద్ధ
- దృఢమైన మనస్తత్వంతో ఎదిరించాలి: నిపుణులు
- ఎంజీఎంలో ప్రీతి సంఘటనతోనైనా అప్రమత్తమవుదాం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలతో పాటు ఐఐటీ హైదరాబాద్, జేఎన్‌టీయూ, గీతం, ఎంఎన్ఆర్ ప్రయివేట్ యూనివర్సిటీలున్నాయి. సిద్దిపేట, సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలున్నాయి. సంగారెడ్డిలో ఎంఎన్ఆర్, పటాన్‌చెరులో మహేశ్వరీ మెడికల్ కళాశాలతో పాటు గీతం యూనివర్సిటీలున్నాయి. సుల్తాన్‌పూర్‌లో జేఎన్‌టీయూ క్యాంపస్ ఉంది. నర్సాపూర్‌లో జీవీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఉంది. కందిలో ఐఐటీ హైదరాబాద్‌లో దేశ దేశాల నుంచి విద్యార్థులు వచ్చి చదువుతున్నారు. మూడు జిల్లాల్లోనూ మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలున్నాయి. మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్‌తో పాటు పీజీ విద్యార్థులు చదువుతున్నారు. ఎంబీబీఎస్, బీడీఎస్‌లో చేరిన జూనియర్ల పట్ల సీనియర్ రిపోర్టర్లు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. ఆటపట్టించే పేరుతో హీరోయిజం చేయడం, అతిగా వ్యవహరించడంతో జూనియర్స్ మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తుంది. పీజీలోనూ ఇదే తంతు సాగుతున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో ఎడీ లేడీస్ హాస్టల్స్, గదుల్లోకి అనుమతి లేకుండా వెల్లడం, తనిఖీల పేరిట అసభ్యంగా ప్రవర్తించడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో నాలుగు రోజుల పాటు బైఠాయించి ఆందోళన చేశాక అతనిపై చర్యలు తీసుకున్నారు. ఐఐటీ హైదరాబాద్‌లోనూ జూనియర్లుగా వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి విద్యార్థులు చేరుతారు. వారిని సీనియర్లు ఏదో పేరిట బనాయించడం, ఆటపట్టించడం, పనులు చేయించడం పరిపాటిగా మారిందని చెబుతున్నారు. సరదాగా ఉంటే సర్దుకుపోవడం సహజం. అవమానకరంగా వేధించడంతోనే సమస్యగా మారుతుందని మెడికల్ పూర్వవిద్యార్థులు పేర్కొంటున్నారు. ఎంజీఎంలో ప్రీతి సంఘటన వెలుగు చూశాక విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళన నెలకొంది. తమ పిల్లల్ని ఉన్నత చదువుల కోసం సుదూర ప్రాంతాలకు పంపుతారు. అక్కడ ఏం జరుగుతుందనేది రోజూ గమనించలేని పరిస్థితి ఉంటది. మెడికల్ పీజీ విద్యార్థిని సీనియర్ వేధింపులతో మానసిక వత్తిడికి గురైన ఆత్మహత్యా యత్నానికి పాల్పడడంతో మెడికల్ కళాశాలలు సేఫా అనే అనుమానం వ్యక్తమవుతోంది. విద్యార్థుల పట్ల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు.

యాంటీ ర్యాగింగ్ సెల్స్

ర్యాగింగ్ నేరమయ చర్యగా పరిగణించి చట్టం చేశారు. వినోదం పేరిట జరిగే వికృత క్రీడను సహించేది లేదంటూ న్యాయస్థానాలు గోషిస్తున్నాయి. పోలీసులు సైతం యాంటీ



ర్యాగింగ్ కమిటీలున్నాయని శ్రద్ధ చూపట్లేదనే విమర్శలున్నాయి. ప్రతి కళాశాలలోనూ యాంటీ ర్యాగింగ్ సెల్స్ వేస్తున్నారు. ఆ కమిటీ కొన్ని నిబంధనలు నోటీస్ బోర్డులో పెట్టి చేతులు దులిపేసుకుంటుందనే విమర్శలున్నాయి. వాల్‌పోస్టర్లు, గోడ రాతలు, సర్క్యులర్స్‌కే పరిమితం చేయడం వల్ల గ్యాంగింగ్ కొనసాగుతునే ఉంది. షీటీమ్స్ కూడా ర్యాగింగ్, లైంగిక వేధింపులపై విద్యార్థులకు అవగహన కల్పిస్తున్నారు. జాతీయ విద్యా సంస్థల్లో నేషనల్ యాంటీ ర్యాగింగ్ ప్రోగ్రాం మానిటరింగ్ ఏజెన్సీ ఉంటుంది. పోలీసులు, కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్స్, కళాశాల కమిటీలు తరచూ యాంటీ ర్యాగింగ్ గురించి అవగహన కల్పించాలి. ఎవరైనా విచక్షణ కోల్పోయి వ్యవహరించినా వెంటనే చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల మానసిక ప్రవర్థనను గమనిస్తూ మానసిక నిపులతో కౌన్సిలింగ్స్ ఏర్పాటు చేయాలని విద్యా వేత్తలు సూచిస్తున్నారు. షీటీమ్స్ జూనియర్ కళాశాలలకే పరిమితం కాకుండా మెడికల్, ఇంజనీరింగ్, యూనివర్సిటీల్లోనూ అవగహనా కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి.

> ర్యాగింగ్ భూతం నిండు ప్రాణాలను బలితీసుకుంటుంది. కళాశాలలో పాజిటివ్ అప్రోచ్ కోసం సరదాగా ఆటపట్టించే పేరిట వికృత చేష్టలకు పాల్పడుతండడంతో అమాకులైన విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారు. యాంటీ ర్యాంగింగ్ సెల్స్ ఉన్నపట్పికీ అవి గోడరాతలు, పోస్టర్లు, ఉత్తర్వులకే పరిమితమవుతున్నాయని ఎంజీఎంలో ప్రీతి సంఘటన చూశాక అర్థమవుతోంది. సీనియర్స్, జూనియర్స్ మధ్య సానుకూల వాతావరణం కాకుండా డామినేషన్ ధోరణి పెరిగినందునే సైఫ్ ప్రీతిని వేధించినట్లు తెలుస్తోంది. ఈ ధోరణి అన్ని కళాశాలల్లోనూ కొనసాగుతుందని చెబుతున్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం. యాంటీ ర్యాగింగ్ చట్టం గురించి విద్యార్థుల్లో అవగాహన పెరిగింది. సంగారెడ్డి జిల్లాలో ర్యాగింగ్ అనేది లేదు. ప్రతి విద్యార్థి జూనియర్‌గా కళాశాలకు వస్తాడు. సీనియర్‌గా వెళ్లిపోతాడు. తాను జూనియర్‌గా అనుభవించిన మనోవేధన మరచి సీనియర్‌గా మారాక జూనియర్లపై మిస్ బిహేవియర్ చేయడం సరికాదు.

– రమణకుమార్, సంగారెడ్డి ఎస్పీ

45 రోజుల్లో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం

- ప్రతి గ్రామ చెరువును నీటితో నింపుతాం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సమైక్య పాలనలో ఎవసం చేయాలంటే రైతులకు అన్ని చింతలే ఉండేవని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అన్ని విధాల అండగా కేసీఆర్ పాలనలో అన్ని నిశ్చింతలేనని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శనివారం హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ గౌరవెల్లి భూ నిర్వాసితులకు సాయం చేస్తూనే గౌరవెల్లి ప్రాజెక్టును వచ్చే 45 రోజులలో పూర్తి చేసి ప్రాజెక్టులో నీళ్ల నింపి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ప్రాజెక్టులో 10 కిలోమీటర్ల పనిలో 9.70 కిలోమీటర్ల పని పూర్తయ్యిందని, కేవలం 300 మీటర్ల పని పెండింగులో ఉన్నదని వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టును ఆపేవారు హుస్నాబాద్ అభివృద్ధి కావొద్దని కుట్రతోనే ఆపేవారనీ, తల్లిపాలు తాగి రొమ్ము గుద్దేవారే గౌరవెల్లి ప్రాజెక్టును ఆపుతారని చెప్పుకొచ్చారు. ఇప్పటికే గౌరవెల్లి ప్రాజెక్ట కై రూ.86.97 కోట్లు అదనంగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశ వ్యవసాయ వృద్ధిరేటు 4 శాతం ఉంటే, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ వృద్ధిరేటు 8 శాతం ఉందన్నారు. ఇవాళ దేశంలో ఒక నినాదం పుట్టింది. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అంటూ దేశమంతా కేసీఆర్ వైపునకు చూస్తున్నదని, సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వేసే ప్రతి అడుగు రైతుల కోసమేనని అన్నారు. మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ 2001లో కేసీఆర్ తో టీఆర్ఎస్ ప్రారంభమైన సందర్భంలో యేడాది వరకు చర్చించి నిర్ణయానికి వచ్చామన్నారు. ఈ ఎన్నికల్లో బ్రహ్మాండంగా విజయం సాధిస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీలు మనపై దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ మాట్లాడుతూ నిర్వాసితుల సహకారంతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసుకుంటున్నామన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ లోని లక్షా 6 వేల ఎకరాలకు గౌరవెల్లి ద్వారా సాగునీరు అందనున్నదన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మంత్రి కేటీఆర్ సహకారంతో హుస్నాబాద్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జడ్పీ చైర్మన్ రోజా శర్మ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జెడ్పిటిసి భూక్య మంగ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన మంత్రి



హుస్నాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్ తో కలిసి రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం వచ్చిందంటే.. మీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పట్టుదల వల్లే సాధ్యమైందన్నారు. రూ.2 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయడం జరగిందని తెలిపారు. పేదల కోసం ఈ ప్రాంత ప్రజలకు మంచి వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుం దన్నారు .మిర్జాపూర్ కు నూతన ముదిరాజు సంఘ భవనం, బిటి రోడ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎంపీపీ లకావత్ మానస, సర్పంచ్ తరాల లతా మహేందర్, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ విజయలక్ష్మి, పొన్నబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ ధర పెంచిన కేంద్రం



నవతెలంగాణ-కోహెడ: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపీ ప్రభుత్వం డీజిల్ ధరను పెంపుతో రైతులకు పెట్టుబడి ధరలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నూతనంగా ఒక కోటి 30 లక్షల నిధులతో నిర్మించిన భవన సముదాయాన్ని ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, జెడ్పీ ఛైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ స్థానిక సర్పంచ్ పెర్యాల నవ్య దెవేందర్‌రావులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోహెడ మండలంలో నేటి వరకు 11 కోట్ల 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు. అలాగే ఎంపీటీసీలకు త్వరలోనె 10 లక్షల రూపాయల నిధులు మంజూరి చేస్తామని తెలిపారు. సీపీలకు జీతభత్యాలు పెంచే విషయం త్వరలోనె ప్రభుత్వం పరిగణలోకి తీసుకుందని తెలిపారు. కోహెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే 108 అంబులెన్స్‌ను సైతం ఏర్పాటు చేస్తామన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ పనులు పూర్తి చేసి మండలానికి నీటిని అందించి ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను పెంచి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సముద్రాల ఎక్స్ రోడ్డు నుండి కోహెడ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను కల్పిస్తామని మంత్రి తెలిపారు. కెసీఆర్ కిట్ మాదిరిగానే రానున్న రోజులలో ఆడబిడ్డలందరికి న్యూట్రీషన్ కిట్ అందిస్తామని తెలిపారు. తెలంగాణ రైతాంగానికి భరోసా కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. సన్‌ఫ్లవర్ కందులు, జోన్నలు, విక్రయ కేంద్రాలను సైతం ప్రారంభిస్తామని మంత్రి అన్నారు. రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను పెంచాలని సూచించారు. అందుకు 90 శాతం సబ్సీడీపై ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌ఫామ్ తోటలతో చీడ పురుగులు, పందులు, కోతులులాంటి వాటితో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనమును ప్రారంభించి, నూతన పరపతి సహకార సంఘ భవనానికి భూమిపూజ చేశారు. కెడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, స్థానిక ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, మాజీ జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పారిశుద్ధ్య కార్మికుల భిక్షాటన





నవతెలంగాణ-నిజాంపేట

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం సీఐటీయూ మెదక్ జిల్లా నాయకురాలు బాలమణి ఆధ్వర్యంలో నిజాంపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు జీతాలు రాక దాదాపు నాలుగు నెలలు అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా గ్రామంలోని రోడ్లను, మోరీలను శుభ్రపరచడంలో ముందుంటున్న కార్మికులకు జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రతి నెల 5వ తేదీ వరకు గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఫిబ్రవరి 28న సీఐటీయూ పాదయాత్ర ముగిస్తున్నందున హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో నిజాంపేట గ్రామపంచాయతీ కారోబార్ కొండల్ రెడ్డి, బత్తుల రాములు, ఇందిరా, గరుగులఎల్లవ్వ, నరసవ్వ, నాగవ్వ, కుమార్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నర్సాపూర్: గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం మండల కేంద్రంలో, శివంపేటలో పంచాయతీ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, ఆసిఫ్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మిక ప్రభుత్వమని చెప్పుకుంటూ గ్రామ పంచాయతీ కార్మికులకు మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కార్మికులు ఎక్కువ శాతం పేదవారని గుర్తు చేశారు. మూడు నెలలగా వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై వేధింపులు ఆపాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26 వేల వేతనాన్ని ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో శంకర్, భాషయ్య, నర్సింలు, కృష్ణ, సత్తయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

రాళ్లతో దాడి చేయడం సిగ్గు చేటు

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

'రాళ్లతో దాడి చేయడం సిగ్గు చేటు. ప్రజాస్వామ్యంలో అందరూ సామానులే. మీ ఊరికి వస్తే దాడి చేయిస్తావా' అంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావుపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. అక్బరుపేట్ భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం పర్యటించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బీఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కుల సంఘాల నిర్మాణాలకు నిధులు, రైతులకు సాగునీరు, ప్రతిఇంటికి తాగునీరు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. బొప్పాపూర్ గ్రామం ఉద్యమాల గడ్డ అన్నారు.



మీ ఊరికొస్తే రాళ్లతో దాడి చేయిస్తావా?

మీ ఊరికొస్తే రాళ్లతో దాడి చేయిస్తావా? అంటూ ఎమ్మెల్యేపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో అందరూ సామానులే అన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి రాళ్లతో దాడి చేయించడం సంస్కారం కాదన్నారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. 'తమ గ్రామానికి సీసీ రోడ్లు, ట్రాన్స్ఫార్మర్, పలు సంఘాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ బండమీద బాలమణి కోరారు. ఆమె కోరిక మేరకు పనులు ప్రారంభించడానికి వస్తే ఎమ్మెల్యే దాడి చేయించడం బాధాకరం' అని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండమీద బాలమణి మల్లయ్య, ఉపసర్పంచ్ రాజేందర్ గౌడ్ పాలక వర్గం, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడుజీడీ పల్లి రవి, పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు సురేష్, చింతల కృష్ణ, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

ఎంపీ రాక ముందు బొప్పాపూర్‌లో ఉద్రిక్తత

అక్బరుపేట భూంపల్లి మండలం బొప్పాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయకముందే ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బీజేపీ కార్యకర్తలు, అక్కడున్న బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేసుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య కొద్ది సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం బీజేపీ కార్యకర్తలు టీఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో పోతారెడ్డిపేట రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి బాగులు, ఎనగుర్తి బోర్రెల్లి యాదగిరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏసీపీ చెల్లా దేవేందర్‌రెడ్డి, భూంపల్లి, దుబ్బాక సిద్దిపేట పోలీసు బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.

ఆర్థిక మాంద్యం దెబ్బతో ఉత్పత్తి రంగం కుదేలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు






నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'ఎనిమిదేళ్లుగా ఎన్నడూ లేని విధంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం వచ్చింది. దాని ప్రభావం రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా ఉండబోతోందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది' అని సీపీఐ(ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు అన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్ అధ్యక్షతన శనివారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్లో సీపీఐ(ఎం) జిల్లా విస్తతస్థాయి సమావేశం జరిగింది. అంతకుముందు చుక్క రాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాంద్యం ఫలితంగా మార్కెట్లో ఎన్నడూ లేనివిధంగా ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. ఆహార సరుకుల ధరలు బాగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారం పడుతోందన్నారు ప్రపంచంలో ఒకశాతంగా ఉన్న ఉన్నతవర్గాల చేతుల్లో సంపద పెరిగిపోవడంతో 99 శాతం మంది ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని గ్లోబల్ రిస్క్ రిపోర్ట్ ప్రపంచానికి హెచ్చరిక చేసిందన్నారు. ఒకశాతంగా ఉన్న సంపన్నుల మీద 5 శాతం పన్నులు పెంచితే ప్రపంచ వ్యాప్తంగా పేదరికం నిర్మూలించొచ్చన్నారు. ప్రజలందరికీ ఉచిత విద్య వైద్యం అందించడం సులభమవుతుందన్నారు. దేశంలో మూడు సంవత్సరాల నుంచి ఉత్పాదకత పెరగడం లేదన్నారు. ఏడాది నుంచి తయారీ రంగంలో ఉత్పత్తులు బాగా పడిపోయాయని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు కోత విధించడం సరికాదన్నారు. కరోనా కాలంలో పేదలను ఆదుకోవడం పక్కనబెట్టిన మోడీ ప్రభుత్వం ఉద్దీపన పథకం పేరుతో బడా బాబుల బొజ్జలు నింపిందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో యూనిఫాం సివిల్‌కోడ్ అమలు చేస్తామని బహిరంగంగా ప్రకటించిందన్నారు. మైనార్టీలు మాకు లొంగి ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటించడం దుర్మార్గమన్నారు. చౌకగా అందించే బియ్యం, గోధుమలను ఇవ్వడం ఆపేయడం అన్యాయమన్నారు. న్యాయ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకొని తమకు నచ్చినట్టుగా వ్యవహరించిన వాళ్లకు పదవులు కట్టబెడుతున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాలు, మతం పేరిట చేస్తున్న విభజన రాజకీయాలను వ్యతిరేకిస్తూ ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పోరాడటం ఆహ్వానించదగిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలు ఇళ్లు, స్థలాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే 27 వేల మంది 42 కేంద్రాల్లో గుడిసెలేసి పోరాడుతున్నారన్నారు. వారందరికీ పట్టాలిచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.

బీజేపీ ప్రభుత్వ విధానాలపై పోరు ఉధృతం

బీజేపీ ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడుకొనేందుకు కార్పొరేట్ ఆర్థిక విధానాలు, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య చుక్క రాములు అన్నారు. ఎనిమిదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయన్నారు. అన్ని వస్తువులపై జీఎస్టీ పేరుతో ప్రజలపై భారం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్‌తో సహా అన్నింటినీ ప్రైవేటీకరించి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తోందన్నారు. వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, జీఎస్టీ భారీగా పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేయడమే కాకుండా నిరుద్యోగాన్ని పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన విద్యా విధానంతో పేదలకు విద్యను దూరం చేస్తోందని ధ్వజమెత్తారు. కార్మిక చట్టాలపై వేటు వేసిందన్నారు. ప్రజల సంపదను అదానీ, అంబానీ వంటి బడా కార్పొరేట్లకు దోచి పెడుతోందని మండిపడ్డారు. భారత రాజ్యాంగంపై దాడిని తీవ్రం చేసిందని విమర్శించారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు మల్లికార్జున్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం, కే. రాజయ్య అతిమెల మాణిక్, బి.సాయిలు, రాంచందర్, నరసింహారెడ్డి, నాయకులు తదితరుల పాల్గొన్నారు.



కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రతీ కార్యకర్తకు అన్ని వేళలా అందుబాటులో ఉండి..వారికి తన సహకారాన్ని తప్పకుండా అందజేస్తానని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే పాల్గొని.. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటారెడ్డి, మొగుడంపల్లి జెడ్పీటీసీ మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ విజయ్ కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సంజీవ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ గుండప్ప, ఆత్మ కమిటీ మాజీ చైర్మెన్ రామకృష్ణ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ మహెంకల్ సుభాష్, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ పవార్, కేతకీ ఆలయ చైర్మెన్ నీల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

బిర్లా శివశంకర్ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట

బీఆర్ఎస్ అందోల్-జోగిపేట మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ బిర్లా శివశంకర్ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక క్లాక్ టవర్ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై కేక్‌కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీకాంత్, చేనేత సంఘం చైర్మెన్ వర్కల అశోక్, కోశాధికారి పద్మమానయ్య, మాజీ అధ్యక్షులు సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్,, ఆత్మ కమిటీ డైరెక్టర్ మహేష్ యాదవ్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం,,, ఉస నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రపురం మండల రెవెన్యూ పరిధిలోని తెల్లాపూర్, బండ్లగూడ, రామచంద్రపురం, వెలిమలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు షాది ముబారక్ ద్వారా మంజూరైన రూ.23 లక్షల విలువైన చెక్కులను శనివారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, తహసిల్దార్ జయరాం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలి

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు రాబోవు పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఉన్నత స్థానంలో నిలవాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకుల మానయ్య సూచించారు. స్థానిక శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన ఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం నెగ్గుకు రావడం ఎంతో కష్టతమని, విద్యార్థులు కష్టపడి విజయాలు సాధించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు కూడా సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు కష్టపడి చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. నరసింహారెడ్డి, డైరెక్టర్లు మధుసూదన్, అనిల్, గోపాల్ రెడ్డి, లెక్చరర్లు పాల్గొన్నారు.



ఉత్తమ సేవ చేసిన ఉద్యోగులకు అభినందన సభ

నవతెలంగాణ-నారాయణఖేడ్

ఆర్టీసీలో జనవరి నెలకు సంబంధించి అత్యుత్తమ సేవలు అందించిన కండక్టర్లు, టీం డ్రైవర్లకు శనివారం నగదు అవార్డును అందజేశారు. డిపో మేనేజర్ మల్లేషయ్య ఆధ్వర్యంలో డిపోలో గేట్ మీటింగ్ నిర్వహించి.. వారికి ప్రోత్సాహకాలను అందజేశారు. ఏడుపాయల జాతరలో గతేడాది కంటే ఈ యేడు దాదాపు రూ.2,26,000 అధికంగా ఆదాయం సమకూరిందని మల్లేషయ్య తెలిపారు. అందుకే ఉత్తమ సేవలందించిన కండక్టర్లకు, డ్రైవర్లకు, వాలంటీర్లకు ప్రసంశా పత్రాలను కూడా అందజేశామన్నారు. ఎయంటి ప్రవీణ్ కుమార్, యల్‌హెచ్ అజీమ్, సూపర్వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.



మల్లికార్జున స్వామి జాతర కోసం రూ.30 వేల విరాళం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తన వంతుగా రూ.30 వేల ఆర్థిక సాయాన్ని విరాళంగా దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం మండల ముదిరాజ్ సంఘం సభ్యుల చేతుల మీదుగా అందజేయించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, గ్యారల మల్లేష్, జింక గోపాల్, తుజాల్ పూర్ వీరేశ్, దేవుని చెరువు నర్సింలు, నాగయ్య, తుడుం శ్రీనివాస్, ధనుంజయ్, విఠల్, ఆంజనేయులు, శ్రీశైలం, శివ, సుభాష్, శ్రీకాంత్ గౌడ్, ముద్దంగుల ఎల్లయ్య, కమ్మరి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు



సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలి

నవతెలంగాణ-కంగ్టి

వరంగల్ మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థిని ప్రీతిని మానసికంగా వేదించి.. ఆమె ఆత్మహత్యప్రయత్నానికి కారణమైన సైఫ్‌ను బహిరంగంగా ఉరి తీయాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, ప్రకాష్ రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీనియర్ విద్యార్థి అయిన సైఫ్ కొంతకాలంగా ప్రీతిని వేదిస్తున్నట్టు.. ఆమె తన తండ్రికి చెప్పిందన్నారు. అప్పుడు ప్రీతీ తండ్రి వెంటనే వరంగల్ ఏసీపి బోనల కిషన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించలేదన్నారు. దీంతో తనకు న్యాయం దక్కేలా లేదని మనస్తాపం చెంది ప్రీతీ ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. ఆమెకు మెరుగైనవైద్య సేవలు అందించాలని.. దానికిపూర్తి భాధ్యత ప్రభుత్వమే వహించాలని డిమండ్ చేశారు. కళాశాలలో ఇంత ఉదాంతం జరుగుతున్న హెచ్ఓడి, ప్రిన్సిపాల్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. ఈ కేసును సీబీఐకి అప్పగించి విచారణ చేపట్టాలన్నారు. లేని యెడల వివిధ బంజారా సంఘాల ఆద్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సరేశ్ నాయక్, గణేశ్ రాథోడ్, శంకర్ నాయక్, మోహన్ నాయక్, నందు, రాజు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మనఊరు-మనబడి పనులను మార్చి 31లోపు పూర్తి చేయాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ పాఠశాలల్లో చేపట్టిన పనులను మార్చి 31 లోపు అన్ని హంగులతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో విద్యా, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులతో మన ఊరు మనబడి పనుల పురోగతిని, ఎఫ్‌టిఓల అప్‌లోడ్ తదితరాలపై మండలం వారీగా, ఏఈ వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు లక్ష్యం మేరకు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడదొద్దన్నారు. ఆయా శాఖల ఈఈలు ఎప్పటికప్పుడు డిఈలు, ఏఈలతో పనుల పురోగతిపై సమీక్షించాల న్నారు. కొన్ని మండలాల్లో పనుల పురోగతి నిర్దేశించిన లక్ష్యం మేరకు లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మన ఊరు మన బడిలో చేపట్టిన పనులు పూర్తి చేయడంలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పనులు బాగా చేస్తున్న ఏఈ, డీఈలను కలెక్టర్ అభినందించారు. మిగిలిన ఏఈలు తమ పనులు వేగవంతంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పూర్తి చేయాలని సూచించారు.పూర్తయిన పనులకు సంబంధించి వెంట వెంటనే ఎఫ్‌టిఓలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. మార్చి 31 లోపు మన ఊరు మన బడిలో చేపట్టిన పాఠశాలల పనులన్నీ ఈజీఎస్ పనులతో సహా పూర్తి చేయాలన్నారు. పాఠశాలలకు వేస్తున్న పెయింటింగ్ క్వాలిటీ బాగుండాలని, పూర్తయిన పాఠశాలలకు వెంట వెంటనే పెయింటింగ్ పూర్తి చేయాలని పెయింటింగ్ ఏజెన్సీలకు సూచించారు. అదేవిధంగా త్వరితగతిన డ్యూయల్ డెస్క్ లు ఏర్పా టు చేయాలని, చాక్‌బోర్డులు ఫిట్ చేయాలని సంబంధిత సప్లైంగ్ కాంట్రాక్టర్లకు సూచించారు. పనుల విషయమై ఎంఈఓలు కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. ఆయా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్ కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా విద్యాధికారి రాజేష్, ఇంజనీరింగ్ శాఖల ఈఈలు, డిఈలు, ఏఈలు, పెయింటింగ్ ఏజెన్సీ ప్రతినిధులు, డ్యూయల్ డెస్క్‌ల సప్లైయర్స్ తదితరులు పాల్గొన్నారు.

బి.టి రోడ్డు రెన్యువల్ పనులు వెంటనే ప్రారంభించాలి..

జిల్లాలో బి.టి రోడ్డు రెన్యూవల్ పనులు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.. ఆర్అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో బి.టి రెన్యూవల్స్ పనుల పురోగతి పై ఆర్అండ్‌బి ఎస్ఈతో కలిసి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిటి రెన్యూవల్స్ కు సంబ ంధించి ఆయా ఏజెన్సీలు వెంటనే పనులు ప్రారంభి ంచా లన్నారు. టెండర్లు పూర్తైన వాటికి వెంటనే బి.టి. రోడ్డు రెన్యూవల్ పనులు ప్రారంభించాలన్నారు. టెండరు దశ, అగ్రిమెంట్ పూర్తి కానట్లైతే వెంటనే పూర్తి చేసి త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. పేమెంట్‌కి సంబంధించి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని, టెండర్ ప్రక్రియ పూర్తై, అగ్రిమెంట్ చేసుకున్న ఆయా కాంట్రాక్టర్లు పనులు ప్రారం భించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ కోరారు. ఆర్అండ్‌బి ఎస్ఈ వసంత్ నాయక్, ఈ ఈసురేష్‌కుమార్, డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



సెయింట్ ఆంథోనీస్‌లో స్టూడెంట్స్ ఎల్ఈడి కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో స్టూడెంట్స్ ఎల్ఈడి కాన్ఫరెన్స్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ. జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డి ప్రారంభించారు. 'విద్య యొక్క వేర్లు చేదు.. కానీ ఫలాలు మాత్రం తియ్యన' అన్నట్టు.. విద్యతోనే ఎంత ఎత్తుకైన ఎదగొచ్చు అని వారు విద్యార్థులకు సూచించారు. కాగా విద్యార్థులు వారు నేర్చుకున్నది.. విషయాల వారీగా తమ ప్రతిబను ప్రయోగాల ద్వారా జ్ఞానాన్ని ప్రదర్శించారు. యోగాను కూడా పరిచయం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పటాన్‌చెరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మార్చి 3, 4, 6 తేదీల్లో పటాన్‌చెరు కేంద్రంగా నియోజకవర్గస్థాయి మహిళా దినోత్సవ సంబురాలు నిర్వహించబోతున్నట్టు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లపై నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల మహిళా అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. తాను మండల పరిషత్ అధ్యక్షుడిగా ఎన్నికైన నాటినుండి నేటి వరకు 20 ఏండ్లుగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 3, 4, 6 తేదీలలో మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. ఇందులో భాగంగా మొదటి రెండు రోజులు మైత్రి క్రీడా మైదానంలో మహిళా ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు వివిధ అంశాలలో క్రీడా పోటీలు ఏర్పాటు చేశామన్నారు. 6వ తేదీన జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో బహుమతుల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖులచే ఉపన్యాసాలు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజాప్రతినిధులు సంబరాలలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ మహిపాల్ రెడ్డి, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు లలితా సోమిరెడ్డి, రోజాబాల్ రెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్, మెట్టు రమాదేవి కుమార్ యాదవ్, ఎంఈఓలు, సెర్ప్ ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి



నవతెలంగాణ-రాయికోడ్

బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అత్యంత అభివృద్ధి చెందుతున్నదని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం రాయికోడ్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో మార్క్ ఫెడ్ వరము సొసైటీ ద్వారా శనిగెల గోనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులకు లాభసాటిగా ఉండేందుకు గిట్టుబాటు ధర రూ.5335 కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. నల్లంపల్లి చౌరస్తా నుండి పీపాడ్ పల్లి వరకు రూ.2.45 కోట్ల నిధులతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం హస్నాబాద్, నాగన్ పల్లి ఔరంగ నగర గ్రామాల సమీపంలో బొగ్గులం పల్లి కట్ట పై వెలసిన కట్ట మైసమ్మ గంగమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మ వార్ల కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ ప్రాంతాన్ని రానున్న రోజుల్లో టూరిజం ప్లేస్‌గా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. దేవాలయం వరకు విద్యుత్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జెడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, ఎంపీపీ మమత అశోక్, పార్టీ అధ్యక్షులు బస్వారాజ్ పాటిల్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్, ఆత్మ చైర్మన్ విట్టల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతీ వరం చైర్మన్ వీరరెడ్డి ఏఎంసి డైరెక్టర్లు లు , ఎంపీటీసీలు మొగులప్ప, నిరంజన్, నవనీత విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాలి



నవతెలంగాణ-జోగిపేట

ఉపాధి మార్గాలతో ఆర్థికంగా ఎదగాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆకాంక్షించారు. అందోల్-జోగిపేట క్లాక్ టవర్ సమీపంలో చేనేత విక్రయశాలను (ఔట్‌లెట్) శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక్కడ జోగిపేట పట్టణ వాసులకు, పరిసర ప్రాంతాల వారికి చేనేత వస్త్రాలు ఎంతో నాణ్యంగా అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం వీరహనుమాన్ మందిరం సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. ఎమ్మెల్యేను శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, మార్క్ ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రజినీకాంత్, చేనేత సంఘం చైర్మెన్ వర్కల అశోక్, కోశాధికారి పద్మమానయ్య, మాజీ అధ్య క్షులు సత్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, పద్మశాలి సంఘం నాయకులు, శ్రీనివాస్, సత్యం, సతీష్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, గాజుల రవి, మహేష్ యాదవ్, బీర్ల శంకర్, ఉస నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

బిజిలిపూర్ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని బిజిలీపూర్ రోడ్డు పనులను ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శనివారం ప్రారంభించారు. బిజిలిపూర్ నుంచి పెద్దాపూర్ సరిహద్దు శివారు వరకు రెండు కిలోమీటర్లను ఒక కోటి 80 లక్షలతో రెండు పనులు చేపటనున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. కాగా శంకుస్థాపన రోజే రోడ్డు పనులను కూడా ప్రారంభించడం మొదలుపెట్టారు. కొన్నేండ్ల నుంచి బిజిలి పూర్- పెద్దాపురం రోడ్డు కంకరవయమై కాలినడకన కూడా నడవలేని దుస్థితి నెలకొన్నది. అయితే రోడ్డు పనులు ప్రారంభించడంతో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జెడ్పీటీసీ పత్రి అపర్ణ శ్రీకాంత్, డిప్యూటీ తాసిల్దార్ షంబిరెడ్డి, ఎంపీటీసీ నవీన సదానందం, సర్పంచ్ పద్మయ్య. వరం చైర్మన్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివాజీ రావు, పీఏసీఎస్ చైర్మెన్ వినోద్ గౌడ్, ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్, మజీ మార్కెట్ చైర్మన్ రజిని కాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధి రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా రోడ్లు.. ప్రయాణీకులకు పాట్లు



నవతెలంగాణ-న్యాల్కల్

మండలంలోని రోడ్లు అధ్వానంగా తయారై.. ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. పార్టీ నాయకులతో కలిసి శనివారం మండలంలోని గ్రామీణ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లన్నీ పూర్తిగా పాడైపోయాయన్నారు. జహీరాబాద్ నుంచి బీదర్ వెళ్లే రోడ్డు, నారింజ నుంచి హుస్సెల్లి వరకు రోడ్లు మొత్తం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. బసంత్‌పూర్, కల్బెమల్‌లో ఉన్న సీసీరోడ్లు బీటలు వాలి గుంతలమయంగా మారిందన్నారు. గణేష్పూర్ రోడ్డు గుంతలు ఏర్పడగా మట్టితో పూడ్చారని.. దీంతో వాహనాలు వెళ్తుంటే దుమ్ము, మట్టి లేస్తున్నదన్నారు. న్యాల్‌కల్ నుండి నారాయణ ఖేడ్ (రెండు నియోజకవర్గాలను కలిపే రోడ్డు) రాఘవాపూర్ వరకు పూర్తిగా గుంతల నిండి ప్రమాదకరంగా మారిందన్నారు. చాల్కీ ఎక్స్ రోడ్డు నుంచి రత్నాపూర్ బీదర్ వెళ్లే రోడ్డు, చాల్క్ నుండి కాకిజనవాడ, న్యాల్‌కల్ డప్పూర్ నుంచి బీదర్ వెళ్లే రోడ్డు, న్యామతా బాద్ రోడ్డు, రామతీర్థ గుంజేట్టి నుండి హుసెల్లి వెళ్లే రోడ్డు, ఈ విధంగా మండలంలోని అన్ని రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రమాదక రంగా మారాయన్నారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. అప్పుడప్పుడు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. ఈ రోడ్ల నిర్వాహణకు ఒక ప్రత్యేక శాఖ ఉన్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. వెంటనే సదరు అధికారులు స్పందించి.. ఈ రోడ్లు బాగు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ శంకర్, కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్,మోహన్ రెడ్డి,ఈశ్వర్, రంజిత్,బాల్ రాజ్, పాండు తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాల ఆహారంతో పౌష్టికత లభ్యం



నవతెలంగాణ-జహీరాబాద్

చిరుధాన్యాల ఆహారం తీసుకుంటే పౌష్టికత లభించడంతోపాటు రోగాలకు దూరంగా ఉండొచ్చని కెవికె శాస్త్రవేత్త హేమలత అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చిరుధాన్యాలపై శనివారం ఏర్పాటుచేసిన అవగాహనా కార్యక్రమానికి డీడీఎస్ సంఘం సభ్యులు చంద్రమ్మ, చుక్కమ్మ, మొగులమ్మా, పూలమ్మ, విజయలక్ష్మిలతో కలిసి డిగ్రీ కళాశాల విద్యార్థులకు చిరుధాన్యాల ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం హేమలత మాట్లాడుతూ.. డీడీఏ సంఘం సభ్యులు చిరుధాన్యాలను పండించడం తోపాటు వాటిని మార్కెటింగ్ కూడా చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ఒక్కొక్క చిరుధాన్యంలో ఉన్న పోషక విలువ లను తెలియపరుస్తూ.. చిరుధాన్యాల సంరక్షణకు అనేక కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరాన్ని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయన్నారు. గత 25ఏండ్లుగా డిడిఎస్ సంస్థ జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ రూపాల్లో చిరుధాన్యాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. ఎంతో మంది రైతులకు చిరుధాన్యాల పంటల గురించి, వాటి పౌష్టిక విలువలు, సాగు గురించి తెలియపరచి చిరుధాన్యాల సాగు పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అస్లం ఫారుకి, కెవికె శాస్త్రవేత్త రమేష్, మాణిక్యం, ప్రసాద్, వినయ్ కుమార్, మంజుల నరసమ్మ ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు పెద్దన్నగా సీఎం





నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రంలోని ప్రతీ పేదింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ఓ పెద్దన్నగా వ్యవహరిస్తూ.. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లతో వారి పెండ్లిళ్లకు అండగా నిలుస్తున్నారని పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ అన్నారు. శనివారం స్థానిక ఐబి కార్యాలయంలో తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పది, గ్రామాల్లోని 15 మంది.. మొత్తంగా 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వాలు ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలను అందిస్తూ.. అన్ని వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పేద ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీలమల్లన్న, నాయకులు చింత సాయికుమార్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఇంద్రమోహన్ గౌడ్ , విద్యాసాగర్ రెడ్డి, ఆకులశివకుమార్, నల్ల సత్యం గౌడ్, అందజేస్తున్న ఈ కార్యక్రమలో ఎంపీపీ తోట యాదమ్మ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ అబ్దుల్ నబీ, సుధాకర్, విజేందర్ రెడ్డి, ఆర్ఐ గణేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఉచిత వైద్య శిబిరాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈశ్వర ఫౌండేషన్ నిర్వాహకులు ఓదెల ప్రభు గుప్తా అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు ఓదెల ఈశ్వరయ్య గుప్త జ్ఞాపకార్థం స్థానిక రవీంద్ర మోడల్ పాఠశాలలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభు గుప్తా మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో 400 మంది విద్యార్థులకు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన పరీక్షలను నిర్వహించి.. మందులను కూడా పంపిణీ చేశామన్నారు. తమ ఈశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈఎన్‌టి హాస్పిటల్ హైదరాబాద్ డాక్టర్ అచ్యుత్ , వైద్య బృందం మారుతి, మధుకర్, సీతారాం అగ్రోడ్, పురందేర్ ఈశ్వర్ ఫౌండేషన్ హెచ్ఆర్. రూపేష్, ఆఫీస్ బృందం సందీప్, రాకేష్, శివకుమార్, అడివిప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు షరీఫ్ ఉత్సవాలు



నవతెలంగాణ-కొండాపూర్


మండల పరిధిలోని అలియాబాద్‌లో సర్పంచ్ ఫాహిమ్ ఆధ్వర్యంలో మూడ్రోజులు పాటు జరగనున్న ఉర్సు షరీఫ్ ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. మొదటి రోజున గంధం ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. రెండో రోజైన నేడు(ఆదివారం) దీపారాధన, రేపు(సోమవారం) అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కాగా నేడు డీసీసీబీ చైర్మెన్ పట్నం మాణిక్యం హాజరవుతున్నాడని.. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్పంచ్ కోరారు.

చిట్టాపూర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీ శంకుస్థాపన



నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : సిద్దిపేట జిల్లా అక్బురుపేట్ భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ శనివారం గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో వంజరి, గౌడ సంఘాల కు గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, పలుసంఘాల నాయకులతో శంకుస్థాపన చేసి ఇటీవల మంజూరైన 10లక్షల సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ మెదక్ ఎంపీ ,టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి, జడ్పీటీసీలను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో దుబ్బాక జడ్పీటిసి రవీందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ బక్కి వెంకటయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడీపల్లి రవీందర్, పీఏసీఎస్ ఛైర్మన్ షేర్ల కైలాసం, ఏఎంసీ డైరెక్టర్ ప్రమోద్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ



మెదక్

3

ఆదివారం 26 ఫిబ్రవరి 2023

శ్రీకృష్ణనంద జీ మహారాజ్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-నర్సాపూర్

హిమాలయాలకు చెందిన సిద్ధయోగి శ్రీ కృష్ణానంద జీ మహారాజ్‌కు మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామ పరిధిలోని సద్గురు దామ ఆశ్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా కబీర్ సేన రాష్ట్ర అధ్యక్షులు చత్రునాయక్ ఆధ్వర్యంలో నర్సాపూర్ సబ్‌స్టేషన్ వద్ద ఘన స్వాగతం పలికారు. చిప్పల్‌తుర్తి గ్రామంలోని సద్గురు ధామ ఆశ్రమంలో ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు హవాన్ పూజన్ బ్రహ్మ దీక్ష, శ్రీరామ్ కథ, సద్గురు అమృతవాణి కార్యక్రమాలలో శ్రీ కృష్ణానంద జీ మహారాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేయనున్నారని నిర్వాహకులు తెలిపారు ఈ మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు చిప్పల్‌తుర్తి గ్రామంతో పాటు పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ, అన్న ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ ర్యాలీలో నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ మురళీధర్ యాదవ్, నాయకులు వాళ్దాస్ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి జెడ్పీటీసీ విరాళం



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సాయంగా రూ.40 వేల విరాళాన్ని ప్రకటించారు. శనివారం విరాళం డబ్బులను మండల కేంద్రమైన శివంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా గ్రామ సర్పంచ్ సురేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ , చిన్నచింతకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి వివాహిత మృతి

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్



పురుగుల మందు సేవించి వివాహిత మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని దానం పల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నిజాంపేట్ మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన మంజులకు పేట మండల పరిధిలోని దానం పల్లి గ్రామానికి చెందిన గోపాల్‌తో దాదాపు పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. పల్వంచ మంజుల (30) శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించడంతో మృతి చెందారు. మృతురాలి తల్లిదండ్రులు తమ కుమార్తె మృతిపై అనుమానాలు వ్యక్తం చేయడంతో అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందినట్లు కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ బాల్‌రాజు తెలిపారు.

నిర్భయంగా పరీక్షలు రాసి ర్యాంకులు సాధించాలి

డీసీఎస్ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-వెల్దుర్తి



పదో తరగతి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థిని విద్యారులు భయాన్ని వీడి నిర్భయంగా పరీక్షలు వ్రాసి మంచి ర్యాంకులు సాధించాలని డీసీఎస్ఓ శ్రీనివాస్ కోరారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం ప్రత్యేక తరగతి సమయంలో పదో తరగతి పరీక్షల ప్రత్యేక అధికారి డీసీఎస్ఓ శ్రీనివాస్ సందర్శించి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులను వివిధ అంశా లపై ప్రశ్నించి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. అనంతరం పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకోవాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు మంచిగా రాయాలని సూచించారు. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించా రు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యా యులు అక్బర్ అలీ, నవీన్, యాదయ్య, భవాని, పీడీ ప్రతాప్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు

దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున తరలి రావాలి


కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డా కె విఠల్



నవతెలంగాణ-కొల్చారం

సంగారెడ్డిలో 26న చేపట్టనున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ, జిల్లా కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి మండల కురుమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని శనివారం కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాకె విఠల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య విగ్రహం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే జిల్లా కురుమ సంఘం భవనం నిర్మాణానికి భూమి పూజ చేయడం సంతోషకరంగా ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం కొల్చారం మండల కురుమ సంఘం నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కోరె ఎల్లయ్య, అధ్యక్షుడు మానయ్య, బైకరి శ్రీకాంత్, మండల యూత్ ప్రెసిడెంట్ సాతెల్లి లక్ష్మయ్య, పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఇందులో జిల్లా కలెక్టర్‌గా రఫీ, జిల్లా విద్యాధికారిగా ఎండీ అమీర్, మండల విద్యాధికారిగా పరహా తబసుం, పీఈటీగా ఉమేరా బేగం, ఉర్దూ టీచర్‌గా నజీమీన్ బేగం, హెచ్ఎంగా సిద్రా తబసుం, ఉర్దూ టీచర్‌గా సజియా బెగం లు తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నసిరోద్దీన్ మాట్లాడుతూ ఇదే స్పూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ కదీర్, బఫిరా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు 30 క్వింటాళ్ల బీర్నీస్ దగ్ధం

నవతెలంగాణ-తొగుట



ప్రమాదవశాత్తు 30 క్వింటాళ్ల బీర్నిస్ దగ్ధం అయిన సంఘటన మండలంలోని వర్ధరాజుపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన వంగాల సంజీవారెడ్డికి చెందిన 4 ఎకరాల బీర్నిస్ సుమారు 30 క్వింటాళ్ల వరకు దగ్ధం అయింది. దాదాపు రూ.4.20 లక్షల వరకు ఆర్థిక నష్టం వాటిల్లింద ని మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ అశోక్ రాజు తెలిపారు.

డబుల్ బెడ్ రూమ్ కోసం దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ గృహాల కోసం అర్హులైన వారు మార్చి 10వ తేదిలోగా దరఖాస్తులు చేసుకోవాలని పేట తహసీల్దార్ చరణ్ సింగ్ శనివారం తెలిపారు. పెద్దశంకరంపేటలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాల కోసం అర్హులైన వారు సమీప మీ సేవలో రేషన్ కార్డు, నివాసగృహం కరెంటు బిల్లు తదితర ధ్రువపత్రాలను జత చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాలలను కూలీ పనులకు దూరంగా ఉంచాలి

- నవాబుపేట్, ధర్మారంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు





నవతెలంగాణ-మెదక్ టౌన్

బాలలను కూలీ పనులకు దూరంగా ఉంచాలని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరెళ్ల మల్లిఖార్జున్ గౌడ్ అన్నారు. మెదక్ పట్టణంలోని నవాబుపేట్‌లో శనివారం బాలల పరిరక్షణ కమిటి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఆరెళ్ల మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని పిల్లలు కూలి పనులకు దూరంగా ఉండేలా చూడాన్నారు. బాల్యవివాహాలు చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాలికల మీద అత్యాచారాలు జరగకుండా ఎళ్ల వేళల ఈ కమిటి సభ్యులు కృషి చేయాలని హితువు పలికారు. బాలల హక్కులు సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కమిటి సభ్యులకు సూచనలు, సలహాలు చేశారు. బాలల పరిరక్షణ కోసం తాను ఎళ్ల వేళల అందుబాటులో ఉంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్ ఆరెళ్ల గాయత్రి, అంగన్వాడీ సిబ్బంది, కమిటి సభ్యులు బత్తుల ప్రసాద్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : మహిళా శిశు సంక్షేమ శాఖ రామయంపేట్ ప్రాజెక్టు సెక్టార్ వెల్దుర్తి సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడి టీచర్ వేదవతి గ్రామ సర్పంచ్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలో ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలో అంగన్వాడి కేంద్రంలో బాలల సంరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు ఈ కమిటీలో ఛైర్మన్ స్థానిక సర్పంచ్ శంకర్ రెడ్డి కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ వేదవతి సభ్యులుగా ఏఎన్ఎం ఏసమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్ రెడ్డి యూత్ అసోసియేషన్ శ్రీనివాస్ ఐకెపి సిబ్బంది స్వరూప సభ్యులు నరేందర్ రెడ్డి తో పాటు మరికొంతమంది ఏర్పాటు చేయడం జరిగిందని అంగన్వాడి టీచర్ వేదవతి అన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ రెడ్డి మాట్లాడారు బాలల హక్కుల పరిరక్షణ కోసం ఈ కమిటీల్లో ఉన్న సభ్యులందరూ కాపాడుకుందామని అన్నారు వెట్టి చాకిరి బాలయ్య వివరాలు కిరాణం దుకాణాల్లో ఛాయా దుకాణాల్లో మగ్గుతున్న బాల్యాలను వారి హక్కులను కాపాడుకుందాం అన్నారు అనంతరం సూపర్వైజర్ వరలక్ష్మి తో కలిసి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు గర్భిణీలకు సీమంత కార్యక్రమాలు నిర్వహించారు అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడారు అంగన్వాడిలో అందజేసే పౌష్టికమైన ఆహారాన్ని అంగన్వాడి కేంద్రంలోని భుజించి ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిచ్చి దేశానికి అందించేటట్లు చూడాలని కోరారు

ఏడుపాయల హుండీ లెక్కిపులో చోరీ

- చోరికి పాల్పడ్డ ఉద్యోగి విధులకు హాజరు కావద్దంటూ ఆదేశం

నవతెలంగాణ -పాపన్నపేట



కాదేది కవితకనర్హం అన్నాడొక మహాకవి, అదేవిధంగా ఎన్ని సీసీ కెమెరాలు ఉన్నా ఎంతమంది పోలీసులు ఉన్నా అంతకు రెట్టింపు అధికారులు ఉన్నా దొంగతనం చేయడానికి ఏది అడ్డు కాదు అనుకున్నాడు దొంగ. అది ఎవరో పరాయి దొంగ అనుకుంటే పొరపాటే. ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అన్నట్టు సాక్షాత్తు ఒక ఉద్యోగి దొంగతనం చేస్తూ పట్టుబడ్డ సంఘటన ఇటీవల ఏడుపాయలలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి పాపన్నపేట మండల పరిధిలోని ప్రఖ్యాత ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ఇటీవల హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. అంతా సజావుగా సాగుతున్న సమయంలో రూపాయల బిండళ్లు ఏ నోట్లకా నోట్లు బిండళ్లుగా విభజించి కట్టలు కట్టి పెట్టారు. ఇదే అదునుగా భావించి ఒక ఉద్యోగి తన తెలివికి పదును పెట్టాడు. నోట్ల లెక్కింపు మిషన్‌కు సంబంధించిన కాలి డబ్బా తీసుకొని అందులో అమాంతంగా రూ.50 వేలు విలువ చేసే బిండల్ ను డబ్బాలో వేసుకొని వెళ తుండగా, సాక్షాత్తు ఆలయ అధికారి కంట్లో పడ్డాడు. విషయం గమనించి ఆ డబ్బా గుంజి చూడగా డబ్బులు కనిపించాయి. వెంటనే ఈ విషయం ఆలయ అధికారి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక నుంచి విధులకు హాజరు కావద్దంటూ ఆ తాత్కాలిక ఉద్యోగిని ఆదేశించారు. ఇంత జరిగినా ఆ ఉద్యోగి మళ్లీ ఉద్యోగంలోకి ఎక్కాలని సంబంధిత అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా హుండీ లెక్కింపు సమయంలో చాలాసార్లు దొంగతనాలు జరిగాయి. ఇవి అన్ని అధికారులకు తెలిసే జరుగుతున్నట్లు సంబంధిత ఉద్యోగులు వెల్లడిస్తున్నారు. ఇదే కాకుండా గతంలో సంబంధిత డైరెక్టర్ సైతం డబ్బులను దోతి సింగల్లో పెట్టుకొని బయటకు తీసుకువచ్చి స్కూటర్లో పెడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులు పట్టుకున్న విషయం గమనార్హం. అంతేకాకుండా గతంలో ఆలయంలో పనిచేసే ఒక వేద బ్రహ్మణుడి ఇంట్లో మెదక్‌లో దొంగతనం జరిగింది. ఈ విషయం అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఆ బ్రాహ్మణుడు. దీంతో అప్పటి ఎస్సై నాగేశ్వరరావు దొంగతనం జరిగిన తీరును పరిశీలించడానికి ఆ ఆలయ పూజారి ఇంటికి వెళ్లగా పోయిన సొమ్ము దేవుడెరుగు, అతడి ఇల్లు పరిశీలిస్తుండగా దుర్గామాతకు కానుకగా వచ్చిన ముక్కుపుడకలు, చెవుల కమ్మలు కనుబొమ్మలు తదితర బంగారు కానుకలు అతడి ఇంట్లో లభ్యమయ్యాయి. ఈ విషయం గమనించిన ఎస్సై అసలు మీ ఇంట్లో దొంగలు పడ్డారా, నీవే దొంగవా అని ప్రశ్నించాడంటే ఏడుపాయలలో ఎంతటి ఘోరాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఏడుపాయలలో హుండీ లెక్కింపులో జరుగుతున్న దొంగతనాలతో పాటు అన్ని రంగాల్లో ఎంతగా ఆలయ సొమ్ము దోచుకుంటున్నారో అర్థమవుతుంది. ఇదిలాఉండగా హుండీ లెక్కింపులో ఉద్యోగి దొంగతనం విషయమై ఆలయ ఈఓను వివరణ కోరడానికి ప్రయత్నించగా అతడు ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఇక ఛైర్మన్‌ను వివరణ కోరగా ఆలయ ఉద్యోగి దొంగతనం విషయాన్ని వివరణ కోరగా, విషయం నాకు తెలియదన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన బుద్ధుల యాదగిరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న యాదగిరిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తన వంతు సాయంగా రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆటో డ్రైవర్ల శ్రమదానం

- రోడ్డు బాగుంటేనే మేము బాగుంటాం



నవతెలంగాణ-వెల్దుర్తి

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూసి మోసపోకుమా అనే సూక్తిని ఆచరణలో పెట్టి ఆటో డ్రైవర్‌లు పలుగు, పార పట్టి రోడ్డును చదును చేశారు. వెల్దుర్తి నుంచి మెదక్ వరకు 23 కిలోమీటర్ల దూరం రోజూ ఆటోలు నడుపుతామని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా గుంతలు పూడ్చే వారే లేక స్వయంగా ఒకరోజు ఆటోలను బంద్ చేసి వారంతా ఏకమై గుంతలను పూడ్చుకుందామనే ఆలోచన చేశారు. శనివారం శ్రమదానంతో గుంతలను పూడ్చుకునే కార్యక్రమాన్ని చేపట్టారు. వెల్దుర్తి నుంచి మెదక్ వరకు మోకాలు లోతు ఏర్పడ్డ గుంతలను మట్టిపోస్తూ చదును చేసుకున్నామన్నారు. రోజు రోజుకు ఆటోలు పాడై, చేసిన కష్టం రిపేర్లకే పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమదానం వల్లనైన తమ కష్టం వృధా కాకుండా ఉంటుందేమోనని వారు ఆశిస్తున్నారు.

పాలకవర్గం, అధికారులు కలిసి అభివృద్ధి చేసుకోవాలి

- 2023-24 ఆర్థిక సంవత్సరానికి మిగులు బడ్జెట్ రూ.4.16 లక్షలు
- అదనపు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



నవతెలంగాణ-నర్సాపూర్

మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు కలిస కట్టుగా ఉండి మున్సిపాలిటీని అభివృద్ధి పరచుకోవాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. శనివారం నర్సాపూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నర్సాపూర్ మున్సిపల్ ఛైర్మన్ మురళి యాదవ్ అధ్యక్షతన మున్సిపల్ వార్షిక బడ్జెట్ 2023-24 సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ హాజరయ్యారు. ఆదాయ వ్యయాల, సంగ్రహన పద్దులను మున్సిపల్ అకౌంటెంట్ వెంకట్‌రావు పాలకవర్గ సభ్యులకు చదివి వినిపించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి అంచనా వేసిన మొత్తం ఆదాయం రూ.2077.56 లక్షలు ఉండగా, వ్యయం 2073.40 లక్షలుగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రూ.394.10 లక్షలు, పన్నేతరుల ద్వారా రూ.229.96 లక్షలు కలుపుకొని మొత్తం రూ.624.06 లక్షలుగా పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఆదాయం బడ్జెట్ రూ.2077. 56 లక్షలు కాగా, అంచనా వ్యయం రూ.2073.40 లక్షలుగా తీర్మానించారు. కాగా మిగులు బడ్జెట్ రూ.4.16 లక్షలుగా బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఈ మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ పాలకవర్గం సభ్యులు అందరూ ఆమోదించి తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్లు అశోక్ గౌడ్, బుచ్చే యాదవ్, సురేష్, రాజేందర్, లతా రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పత్తి రైతులను ముంచుతున్న ప్రభుత్వాలు

- ప్రభుత్వాలపై సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శ్రీనివాస్ ఆగ్రహం
- క్వింటాలుకు రూ.12 వేల మద్దతు ధర ఇవ్వాలి
- సీసీఐ కొనుగోల్లు ప్రారంభించాలని డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాల్ పత్తికి రూ.6600 మద్దతు ధర నిర్ణయించి రైతులను నిండాముంచుతున్నాయని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల శాఖ సమావేశానికి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ఆరకొరగా వచ్చిన పత్తి దిగుబడులతో రైతులు అవేదనకు గురవుతుంటే పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాలు రైతులపై కపట ప్రేమను వల్లిస్తున్నాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా మద్దతు ధర తగ్గించి దళారీ వ్యవస్థకు ఆజ్యాం పోస్తున్నాయన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అదుకునేలా తక్షణమే ప్రభుత్వాలు స్పందించి క్వింటాళ్ పత్తికి రూ.12 వేలు మద్దతు ధర కల్పించి సీసీఐ భాగస్వామ్యంతో పత్తి కొనుగోల్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. బొమ్మిడి సాయి కృష్ణ, దుగ్యాని తిరుపతి, శ్రీనివాస్, మొగిలి, సంతోష్, చంద్రం, మహేందర్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో 30 అంశాలకు 28 ఆమోదం, 2 తిరస్కరణ

నవతెలంగాణ-దుబ్బాక



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 30 అంశాలకుగాను రెండింటిని తిరస్కరించగా 28 అంశాలు కౌన్సిల్ సభ్యులచే ఆమోదింపబడ్డాయి. శనివారం దుబ్బాక పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల 1,12,13 నెంబర్ల మున్సిపల్ దుకాణాలకు లీడ్ అగ్రిమెంట్ చేయించి ఇచ్చుటకై తీర్మానం చేశారు. సాధారణ నిధులతో మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి, చెల్లాపూర్, ధర్మాజీపేట, లచ్చపేట, మల్లాయపల్లి వార్డుల్లో కాలిపోయిన మోటార్ల రిపేరు కోసం రూ.4.91 లక్షలు మంజూరు చేసేందుకు తీర్మానం చేశారు. పట్టణ ప్రగతి నిధులతో దుంపలపల్లి 4 వ వార్డులో ఫ్రీడమ్ పార్క్ ఏర్పాటుకు రూ.5.50 లక్షలు, దుబ్బాక పట్టణ కేంద్రంలో వెజ్-నాన్ వెజ్ మార్కెట్లకు మెయిన్ గేట్ ఏర్పాటుకై రూ.95 వేలు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో నీటి సరఫరా ట్యాంకులు శుభ్ర పరచడానికి, పారిశుద్య నిర్వహణకై బ్లీచింగ్ పౌడర్, సున్నం బ్యాగుల కోసం రూ.2.70 లక్షలను కేటాయించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ నిధులతో పలు వార్డుల్లో రోడ్డు పక్కన మూడు రకాల చెత్త డబ్బాల ఏర్పాటుకు రూ.5 లక్షలు, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో రూ.2 లక్షలతో వాల్ పెయింట్ వేయడానికి 50 ప్రదేశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మొత్తం 28 అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, మున్సిపల్ ఏఈ పృథ్వీరాజ్, కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్లే వే మెథడ్ పద్ధతి విద్య విద్యార్థులకు ఎంతో ఉపయోగం

- విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దాలి
- డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ప్లే వే మెథడ్ పద్ధతి ద్వారా విద్యార్థులకు విద్యను నేర్పిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డీసీసీబీ ఛైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల వికాస్ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం విపంచిలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు నూతన పద్ధతులలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైన ఉందన్నారు. విద్యార్థులు కూడా అందుకు అనుగుణంగా చక్కగా చదువుకొని ముందుకు సాగాలని కోరారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆయా కార్యక్రమాలు ముఖ్య అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మధుమోహన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ సంజీవని వంటిది

- ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పేద ప్రజల పట్ల సీఎంఆర్ఎఫ్ సంజీవని వంటిదని ఎఫ్‌డీసీ ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సహాయ నిధి ఎందరో పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆర్థికంగా ఆదుకుంటుందన్నారు. కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన గడ్డం రాజు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఇబ్బందులకు గురై బ్లడ్ క్యాన్సర్‌గా వైద్యులు గుర్తించారన్నారు. ఆస్పత్రిలో అయిన ఖర్చుల వల్ల రూ.2,50,000 చెక్కును అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డివిజన్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నేతలు నవాజ్, హైమద్, కృష్ణారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

కాల్వపనులను పరిశీలించి మెదక్ ఎంపీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామంలో జరుగుతున్న మల్లన్నసాగర్ పనులను మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం పరిశీలించారు. అనంతరం నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. తదనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌడ్ బాల్ లక్ష్మీ కిష్టయ్య, పాలకవర్గం, జడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు , కాంట్రాక్టర్, పలు శాఖల అధికారులు ఉన్నారు.



రెండో రోజు కొనసాగిన నిరసన

నవతెలంగాణ-సిద్దిపేట



పీఆర్‌సీని ప్రభుత్వం, యాజమాన్యం అమలు చేయకుండా తమను నిర్లక్ష్యానికి గురి చేస్తుందని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ భద్రయ్య, కన్వీనర్ గంగాధర్‌లు అన్నారు. శనివారం పవర్ జేఏసీ పిలుపులో భాగంగా సిద్దిపేట సర్కిల్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జీలతో రెండవ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, పండరి, బాలకిషన్, స్వామి దాసు, శ్రీధర్ రెడ్డి, కాజా, లిమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు కార్యక్రమంపై సమీక్ష

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు ప్రాథమిక పాఠశాల శనివారం పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. తొలిమెట్టు కార్యక్రమంలో సామర్థ్యాల సాధనలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ విధానం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు విషయమై చర్చించారు. రూం టు రీడ్ కోచ్ ద్వారా అభ్యాసన శక్తి పెంపొందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు పుస్తకాలను బాగా చదివినైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. నంగునూరుకు చెందిన డాక్టర్ మంగు ఫణిరాజు దాతృత్వంతో ఇచ్చిన టీవీ ద్వారా పిల్లలకు రూం టు రీడ్ క్యాలెండర్‌లోని బోధన అంశాన్ని టీవీ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎం.డి. తహసిన్ సుల్తాన, శనిగరం కనకయ్య, కోల శ్రీనివాస్, పత్రి మల్లేశం, రామకృష్ణ, రూం టు రీడ్ లైబ్రరీ కోచ్ డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీలోనే సురక్షితమైన ప్రయాణం

- సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీ ఎంతగానో దోహదపడు తుందని సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆర్టీసీ అధికారులు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణాలు చేయవద్దని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలో పైన ప్రజలు ఎక్కువ ప్రయాణం చేయకుండా గ్రామంలో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. బస్టాండ్ పరిసరాలను పరిశీలించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు సూచనలు చేశారు. బస్టాండ్‌లో వర్షపు నీరు నిలవకుండా సీసీ రోడ్డు వేయాలని బస్టాండ్ ముందు భాగంలో ఉన్న ప్రైవేటు వ్యక్తుల డబ్బలను తొలగించాలని ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ కాంపౌండ్ నిర్మాణంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని తెలిపారు. డిపో తరపున బస్టాండుకు ముందు భాగంలో కూర్చోవడానికి కుర్చీలు సమకూరుస్తానని, అదనంగా మిరుదొడ్డి మండలానికి 3 బస్సులు వేయడానికి సిద్ధంగా ఉన్నానని డీఎం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహులు, కాంగ్రెస్ నాయకులు రాజేశం, ఆర్టీసీ అధికారులు బాలకిషన్, పలువురు పాల్గొన్నారు.

పదిలో మళ్లీ మనమే ఫస్ట్ రావాలి

- డిజిటల్ కంటెంట్ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఏంఈఓలు, డీఈఓతో రాష్ట్ర మంత్రి హరీశ్ రావు టెలీ కాన్ఫరెన్స్

నవతెలంగాణ - సిద్దిపేట

జిల్లాను పదో తరగతి ఫలితాల్లో గతేడాది తరహాలోనే ఈ విద్యా సంవత్సరం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు ఆకాంక్షించారు. ఈ యేడు స్వయంగా తానే లక్షలాది రూపాయలు వెచ్చించి పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం డిజిటల్ కంటెంట్ రూపొందించి జిల్లాలోని విద్యార్థులందరికీ అందజేసినట్లు, ఆ డిజిటల్ కంటెంట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, రెసిడెన్షియల్ స్కూల్స్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులు, ఏంఈఓలు, డీఈఓతో మంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-21 విద్యా సంవత్సరం 98 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిస్తే, 2021-22 విద్యా సంవత్సరం 97 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచామని అన్నారు. గతేడాది స్ఫూర్తితో మూడు నెలల ముందు నుంచే స్వయంగా జిల్లా స్థాయి సమీక్షలు నిర్వహించామని, వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచనలు చేశామని, విద్యార్థుల తల్లిదండ్రులకు నేరుగా ఉత్తరం వ్రాయడంతో పాటు వారిని ఇంటి వద్ద ప్రశాంత వాతావరణంలో చదివించేలా తల్లిదండ్రులలో, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.



సీఎం కేసీఆర్ జిల్లా సిద్దిపేట అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్నదనీ, పదవ తరగతిలో పరీక్షా ఫలితాల్లో అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. సబ్జెక్ట్ వారీగా వీక్ ఉన్న విద్యార్థులను గుర్తించి , ఆయా విద్యార్థులు వంద శాతం అన్నీ సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించేలా వారిని ప్రోత్సహించాలని ఉపాధ్యాయ బృందాలకు సూచించారు. పలువురు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో మీ బిడ్డ ఉదయమే 5 గంటలకు లేచి చదువుతున్నారా.. చదివేలా మీరు ప్రోత్సహించాలని, రెండు నెలల వరకూ టీవీ, సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని సూచించారు. 10/10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10వేలు నగదు బహుమతిగా అందిస్తానని, ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఘనంగా సన్మానిస్తానని తెలిపారు.

బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్లారెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా గుండవెల్లి ఎల్లారెడ్డి నియామకమయ్యారు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన ఏఎంసీ మాజీ చైర్మన్ ఎల్లారెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో దుబ్బాక ప్రాంతం నుండి కీలక భూమికను పోషించారు.శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎల్లారెడ్డిని ప్రకటిస్తూ శాలువాను కప్పి సన్మానించారు. ఎల్లారెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో బిఆర్ఎస్ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,ఏఎంసి వైస్ చైర్మన్ పద్మయ్య,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజమౌళి,కిషన్ రెడ్డి, భూమిరెడ్డి, చింతల కృష్ణ,ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాదించాలి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు వేసి జబాబులను రాబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులను పూర్తి స్థాయిలో పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాది పదవ తరగతి అని, ఉద్యోగ బాధ్యతను, కర్తవ్యాన్ని మరవవద్దన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పట్టించాలని, ఈ సమయంలో ఉపాధ్యాయులు సెలవులను ఎక్కువ పెట్టోదన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌ను విధిగా నిర్వహించలన్నారు. లేనిచో శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, పాఠశాల ప్రదానోపద్యాయులు కృష్ణమూర్తి, ఉపాద్యాయులు శ్రీనివాస్ రావు, రమణరావు, విద్యాధర్ రెడ్డి, పద్మారెడ్డి, లావణ్య భ్రమరాంబ, తదితరులున్నారు.

మున్సిపల్‌లో ముమ్మరంగా అభివృద్ధి పనులు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముమ్మరంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఆదేశాలతో రూ.23 కోట్లు విడుదల కావడంతో మున్సిపల్ పరిధిలోని మొత్తం ఇరవై వార్డులలో సీసీ రోడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వార్డు కౌన్సిలర్ ల నేతృత్వంలో కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేస్తున్నారు. ఇప్పటికే పలు వార్డుల్లో పనులు చివరి దశకు వచ్చాయి. మరికొన్ని వార్డుల్లో టెండర్లు పూర్తయినప్పటికీ పనులు ప్రారంభించలేకపోయారు. పనులు నాణ్యతగా చేయాలని మున్సిపల్ శాఖ అధికారులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. సిసి రోడ్ల నిర్మాణం జరిగిన తర్వాత వాటర్ క్యూరింగ్ చాలా చోట్ల కాంట్రాక్టర్ చేయడం లేదని ఆయా వార్డుల నుండి కౌన్సిల్ సభ్యులు దృష్టికి ఇప్పటికే వెళ్ళింది. అసలే వేసవికాలం కావడం వల్ల సిమెంట్ రోడ్లకు వాటర్ క్యూరింగ్ ఎంతో అవసరం ఉంటుంది. కాంట్రాక్టు ప్రత్యేక దృష్టి పెడితే సిసి రోడ్లు కొన్ని దశాబ్దాల వరకు ఉంటాయి. పనులు చేశామా బిల్లులు



తీసుకుందాం అనుకుంటే సంవత్సరం లోపల దెబ్బ తినే అవకాశం ఉంటుంది. గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి ఆయా వార్డులో పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. పనులు నాణ్యతగా జరగాలని సూచనలు చేస్తున్నారు. ఏప్రిల్ చివరివారం వరకు పనులు పూర్తి చేస్తే రెండో విడత నిధులు అవకాశం ఉంటుంది. అంతేకాకుండా అండర్ డ్రైనేజీ పనులు మున్సిపల్ రూరల్ ప్రాంతంలో మిగిలి ఉన్నాయి. రూరల్ ప్రాంతానికి రూ.48 కోట్లు అవసరం ఉన్నాయని ఇప్పటికే మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు పంపినా మంజూరు కాలేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాలకు నిధులు మంజూరు చేసి వెంటనే సిసి రోడ్లు పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అన్ని వార్డులో అభివృద్ధి పనులు

అన్ని వార్డులో అభివృద్ధి పనులు చేపడతాం. రూ. 23 కోట్ల నిధులతో సిసి రోడ్ల పనుల గాను టెండర్లు పూర్తయ్యాయి. చాలా వార్డుల్లో పనులు ప్రారంభమయ్యాయి. పనులు నాణ్యతగా చేయాలని సంబంధిత కాంట్రాక్టులకు సూచిస్తున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి,తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి కృషితో మున్సిపల్ లో అభివృద్ధి పనులు ముందుకు వెళుతున్నాయి. రెండో విడత నిధులు కూడా త్వరలోనే మంజూరు అవుతాయి. గ్రామ అభివృద్ధికి ప్రతి సహకరించాలి. ఆయా వార్డులో కౌన్సిల్ సభ్యులు అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్నారు.



- నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ చైర్మన్

లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం



నవతెలంగాణ-తొగుట

విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించడం హర్షణీయమని ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్నారు. మండలంలోని వెంకట్రా వు పేట గ్రామంలో లిటిల్ బర్డ్స్ స్కూల్‌లో విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా స్వయం పాలన దినో త్సవం నిర్వహించారు. డీఈఓ గా వి.అద్వైత, ఎం ఈఓ గా పి.సాయి స్మరన్, ప్రధానోపాధ్యాయులుగా ఓ.హర్ష వర్ధన్, ఉపాధ్యాయులు కె.అర్చన, ఎం.అశ్విత, టి.చందన శ్రీ, బి.మనోజ్ఞా, ఎండి.అఫ్రీన్, ఎన్.ముద్రిక, టి.వైష్ణవి, ఆర్.సంకీర్తన, పిఈటి గా రేవంత్ గా విధు లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన కొండపాక జర్నలిస్టులు

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలానికి చెందిన జర్నలిస్టులు శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా గతంలో ఇండ్ల స్థలాలకు పట్టాలు పొందిన జర్నలిస్టులు ఇటీవల ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ఇండ్ల స్థలాలను పొందారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో ఇళ్ల స్థలాలు చేకూరాయని కొండపాక మండల జర్నలిస్టులు హైదరాబాదులోని మంత్రి హరీష్ రావు నివాసంలో ఆయన కలుసుకొని పూల మొక్కను కానుకగా అందజేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇండ్ల స్థలాలు పొందిన కొండపాక మండల జర్నలిస్టుల గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం



నుంచి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగళ్ల దుర్గయ్య, జర్నలిస్టులు చిలుముల వెంకటేష్, వడ్లకొండ శ్రీనివాస్, అంకిల్లా కనకారెడ్డి, నిమ్మ నరసింహారెడ్డి, జంజీరపు సంజీవ్, పాలడుగు బాల్ రెడ్డి, వడ్లకొండ సాగర్, గోనె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు పోడియం బహూకరణ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలకు శనివారం పోడియంలు బహూకరించారు. మగ్దుంపూర్ చెందిన బండారు సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, కూతుర్లు అంబటి సౌమ్య - జయా వర్ధన్ రెడ్డి, కోట్ల సౌజన్య- బాబుల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తన తమ్ముడు బ్రతికుండగా సమాజ సేవతో పాటు విద్యాసంస్థల కూడా సహాయాలు చేసేవాడన్నారు. అందుకోసమే వారి కుమార్తెలను అడగగానే పాఠశాలలకు పోడియంలు బహుకరించినందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఒకటో తరగతి ప్రవేశాలకై ఆరు సంవత్సరాల నిబంధనలు సవరించాలి

- టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-మద్దూరు



రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఆరు సంవత్సరాలు నిండిన తర్వాతనే ఒకటవ తరగతిలో చేర్చుకోవాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో చేరేందుకు ఆరేండ్లు నిండాలంటూ రాష్ట్రాలకు లేఖ రాసిందని, ఆరేండ్ల నిబంధన కనుక రాష్ట్రాలు అమలు చేస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఆసక్తి చూపక ప్రైవేటు పాఠశాలలో చేరేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. దాని ద్వారా ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు ప్రశ్నార్థకమయ్యే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్రంలో 50 సంవత్సరాల నుంచి ఒకటవ తరగతిలో చేరేందుకు ఐదు సంవత్సరాల కనీస వయస్సు నిబంధన అమలులో ఉందని, అట్టి నిబంధన విజయవం తమైందన్నారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకురావాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలు లేకపోవడం, అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక పాఠశాల తరగతుల నిర్వహణ సరిగా లేకపోవడంతో 80% మంది తల్లిదండ్రులు మూడేళ్ళ నిండిన బాల బాలికలను ప్రైవేటు విద్యాసంస్థల్లో చేర్పి ఓస్తున్నారని, ఇది ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అభివృద్ధికి చట్టబద్ధత కల్పించే పనిలో భాగమేనని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఒకటవ తరగతి ప్రవేశాలలో ఆరు సంవత్సరాల నిబంధనను ఉపసంహరించుకొని, ఐదు సంవత్సరాల నిబంధనను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్వీఎం ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



నవతెలంగాణ-ములుగు

గుమ్మడిదల గ్రామానికి చెందిన జిన్నారం లావణ్య కృష్ణ దంపతులకు రెండవ కూతురు బేబీ హారిక(12 తీవ్ర కడుపు నొప్పితో బాధ పడుతూ ఆర్వీఎం వైద్యులను సంప్రదించారు. వారు అన్ని రకాలైన పరీక్షలు ఉచితంగా చేసి హారిక కడుపులో ఊహించని విధంగా వెంట్రుకల కట్ట ఉందని చెప్పారు. తల్లిదండ్రులు కుటుంబీకులు ఒక్కసారి కంగుతిని ఆశ్చర్యానికి గురయ్యి కన్నీరుమున్నీర య్యారు. వైద్యులు వెనువెంటనే ఉచితంగా శస్త్ర చికిత్స చేసి హరిక పొత్తి కడుపులోని వెంట్రుకల కట్టను వెలికి తీయడంతో హారికకు ఉపశమనం లభించింది. తల్లిదండ్రులు, కుటుంబీకులు, గుమ్మ డిదల గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున హాస్పిటల్‌కు తరలి వచ్చి వైద్య బృందానికి, హాస్పిటల్ యాజ మాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. శస్త్రచికిత్స పాల్గొన్నాన్న వైద్య బృందం డా. శ్రీనివాస్ జనరల్ సర్జన్, మెడికల్ సూపరింటెండెంట్, డా. కార్తిక్ శస్త్రచికిత్స నిపుణులు, మత్తు మందు వైద్యులు డా.మురళి కృష్ణ, డా.వంశీ పాల్గొన్నారు.

ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. శనివారం ఆయన సీపీ ఆఫిస్ లో పోలీస్ స్టేషన్, సర్కిల్ కోర్టు డ్యూటీ అధికారులకు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఫోక్సో, కేసులలో శిక్షల శాతం పెంచడం, తదితర అంశాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కోర్టు కానిస్టేబుల్ కోర్టు క్యాలెండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. పెండింగ్ ఉన్న పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. ఈ సమావేశంలో సిసిఆర్బి సిఐ గురుస్వామి, సిసిఆర్బి ఎస్ఐ, ఐటి కోర్ ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలి

పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని అడిషనల్ డీసీపీ అడ్మిన్ మహేందర్ అన్నారు. శనివారం సిద్దిపేట సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించిన సాయుధ దళాల వార్షిక పునరుద్ధరణ మొబిలైజేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బంది ఆరోగ్యం గురించి, విధినిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధినిర్వహణలో చురుకుగా ఉండి విధులు నిర్వహించినప్పుడు ఒత్తిడిని జయించవచ్చన్నారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే



ముఖ్యమని తెలిపారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా ఏఆర్ పోలీస్ అధికారులు సిబ్బంది విధులు నిర్వహించడం జరుగుతుందని, ఏఆర్ సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు, కొత్త సవాళ్లను స్వీకరించేందుకు సమాయత్తం చేసేందుకు ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ భాగంగా ఫైరింగ్ ప్రాక్టీస్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో కోటి తలంబ్రాల దీక్ష

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

భద్రాచల దేవస్థానం పిలుపు మేరకు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనే అవకాశం గజ్వేల్‌లోని రామకోటి భక్త సమాజం వారికి దక్కిందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ గత 25సంవత్సరాల నుంచి చేస్తున్న ఆధ్యాత్మిక సేవను గుర్తించిన భద్రాచల దేవస్థానం కోటి తలంబ్రాల దీక్షను అప్పజెప్పడం రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోఘమన్నారు. 100 కోట్ల రామ నామాలు లిఖింపజేసి 1000 కోట్ల రామనామాలకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తిచే రామ నామాలను లిఖింపజేయడమే కాకుండా స్మరింపజేసే వారికి ముక్తిమార్గాన్ని చూపించడం రామకోటి రామరాజుకే సాధ్యమన్నారు. కోటి తలంబ్రాల దీక్షలో కూడా ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. సామాజిక సమరసత ఉమ్మడిజిల్లా అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, ఆత్మకమిటి చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు తలకొక్కుల భాగ్య దుర్గాప్రసాద్, రహీంతో పాటు సంస్థ ప్రతినిధులు: కల్లూరి రాములు, జగ్గారి శ్రీహరి, మాలే శంకరయ్య, రాచకొండ శ్రీనివాస్, గుంటుకు శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, యూత్ లీడర్ తలకొక్కుల ప్రేమ్, మల్లన్న స్వామి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

క్రీడా రంగానికి కేసీఆర్ పెద్దపీట

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ -గజ్వేల్

క్రీడా రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లో కరాటే క్రీడాకారులకు మెడల్స్ సర్టిఫికెట్లను అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆయన సూచించారు. క్రీడారంగంలో రాణించి ఉద్యోగ అవకాశాలు దక్కించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాల్లో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రాంతంలో 25 ఎకరాలలో క్రీడా స్టేడియం ఏర్పాటు చేయాలని స్థల సేకరణ పూర్తి చేశారన్నారు. ఈ నెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన తాడు నేషనల్



కరాట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్స్ అందించిన ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గజ్వేల్ నాయకులు నవాజ్ మీరా, కృష్ణారెడ్డి, హైమద్, నర్సింహులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ హనుమంత రెడ్డి, కోచ్ కృష్ణ పాల్గొన్నారు.

సిద్దిపేట తంజీమ్‌ను రద్దు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ - సిద్దిపేట

మైనార్టీల అభివృద్ధికి పాటుపడని తంజీంను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల మైనారిటీలకు స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ప్రకటించారని, దీంతో పెద్ద ఎత్తున ముస్లింలు దరఖాస్తులు చేసుకున్నట్లు చెప్పారు. దరఖాస్తు చేసుకొని నెలలు గడుస్తున్న కనీసం పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ముస్లింలకు అండగా ఉంటామన్న తంజీం నాయకులు ఆదుకోవడం లేదని , అలాంటి తంజీమ్ ఉండి ఏం లాభం అని ప్రశ్నించారు. తంజీమ్ సొసైటీ ఏర్పడిన నాటి నుండి ముస్లింలకు చేసింది ఏమీ లేదని, కేవలం సొసైటీ నాయకుల అభివృద్ధి కోసమే ముస్లిం



మతాన్ని అడ్డం పెట్టుకొని ఆర్థికంగా ఎదుగుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మైనార్టీ నాయకులు చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిజాయితీ ఉంటే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లోన్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్, హస్సుద్దిన్, ప్రేమ్ కుమార్ , మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

నవతెలంగాణ-మద్దూరు



ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని దూల్మిట్ట తహసిల్దార్ గోపాల్ హెచ్చరించారు. మండలంలో ప్రభుత్వ పనులకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు ఇసుక తీసుకోవాలని పర్మిషన్ ఇవ్వడంతో కొంతమంది ట్రాక్టర్ యజమానులు అక్రమంగా అమ్ముకుంటున్నారని తెలిపారు. జాలపల్లి బైరాన్ పల్లి బెక్కల్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ పనులకు తప్ప ఇసుక ఏ ఇతర వ్యక్తులకు విక్రయించినా ట్రాక్టర్లను సీజ్ చేస్తామన్నారు. మైనింగ్ అధికారులకు అప్పగించి రూ.50 వేల జరిమానా విధిస్తామని తెలిపారు.

కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో పూజల హరికృష్ణ

నవతెలంగాణ - సిద్దిపేట



ఛత్తీస్‌గడ్‌రాష్టం రాయ్‌పూర్‌లో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ 85 వ ప్లీనరీ సమావేశాలకు ఏఐసీసీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ సమా వేశంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు జాతీయ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారని తెలిపారు.

వెంకట నరసింహారెడ్డి కుటుంబానికి మంత్రి దయాకర్‌రావు పరామర్శ

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ గ్రామానికి చెందిన నూతన ఐఏఎస్ వెంకటనరసింహరెడ్డి తల్లి ఇట్టిరెడ్డి జనాబాయి గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెల్సిందే. శనివారం రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జగదేవపూర్ చేరుకుని వెంకట నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. అనంతరం ఇట్టిరెడ్డి జనబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ బాలేశం గౌడ్. జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,బిఆరెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజు,డి పి ఓ దేవకీ దేవి,ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ, డిఎల్ పిఓ వెధవతి, అధికారులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ

నవతెలంగాణ - సిద్దిపేట



నిరుపేద కుటుంబానికి చెందిన సింధు వివాహ సందర్భంగా కాపర్తి పద్మావతి- కాశీనాథం సహకారంతో పుస్తె మెట్టెలు, చీర అందజేసినట్లు వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్, పురం శ్రీనివాస్, పెద్దకోడూరు మాజీ సర్పంచి సామల మధు పాల్గొన్నారు.

చార్టెడ్ అకౌంటెంట్‌కు సన్మానం

పట్టణానికి చెందిన నంగునూరు మల్లికార్జున్ చార్టెడ్ అకౌంట్ గా ఉత్తీర్ణుడైన సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కృష్ణమూర్తి, వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అరవపల్లి హరి కిరణ్, కార్యదర్శి చకిలం రవి, పిఆర్ఓ అయిత శంకర్, కాపర్తి నరేష్ పాల్గొన్నారు.

గృహహింసలేని సమాజాన్ని నిర్మిదాం

- ప్రిన్సిపల్ జూనియార్ సివిల్ జెడ్జ్ శ్రీమతి సౌమ్య

నవ తెలంగాణ -గజ్వేల్



గృహహింస లేని సమాజాన్ని నిర్మిదామని ప్రిన్సిపల్ జూనియార్ సివిల్ జెడ్జ్ సౌమ్య అన్నారు. శనివారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సులో భాగంగా గజ్వేల్ మహిళా సంఖ్య కార్యాలయంలో గృహహింసపై జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గృహహింసను నిరోధించేందుకు 2005 అక్టోబర్ 26న గృహ హింస నిరోధక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను లైంగిక వేధింపులను, హింసను అరికట్టేందుకు ఈ చట్టం దోహదపడాలని కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. గృహహింస నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారధిరాజు, న్యాయవాదులు వనం భాస్కర్ స్వామి ,ప్రశాంత్ ,ఎల్లయ్య ,రాజు ,సురేష్ ,సుదర్శన్ గజ్వేల్ ఏపీఎం యాదగిరి మండల లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, కోర్టు సిబ్బంది తదీతరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కృషితో మున్సిపల్ అభివృద్ధి

- ఏడో వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్

నవతెలంగాణ- గజ్వేల్



ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి చెందుతుందని, మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులోరూ. కోటి 22 లక్షల నిధులతో సిసి రోడ్లను ప్రారంభించినట్లు ఏడో వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం వార్డు ప్రజల మధ్యలో అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నట్లు ఆయన చెప్పారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టితో తన వార్డు అభివృద్ధి చేసుకుంటానని ఆయన అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి మద్దతు ముందుకు వెళ్తామన్నారు. రోజుకు 18 గంటలు పనిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మంచి పేరు తీసుకొస్తా అన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లో గజ్వేల్ మున్సిపల్ ఉండటం తామంతా చేసుకున్న అదృష్టమని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు కొరత లేదని ఆయన చెప్పారు. వార్డులో సీసీ రోడ్లు మురికి కాలువలు వెంటనే పూర్తి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని వాటి పరిష్కారానికి మంత్రి దృష్టి తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయి కుమార్, వార్డు అధ్యక్షులు మాంకాళి నరేష్, స్థానిక కార్యకర్తలు నల్ల శ్రీనివాస్, జక్కుల చిరంజీవి, హరికృష్ణ, బ్రహ్మచారి, నాగేష్, బడే రాములు, బడే యాదగిరి, రాగం నవీన్, కమ్మర్ స్వామి, సదానందం తదితరులతో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభించారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 1న టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ - సిద్దిపేట



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మార్చ్ 1న నిర్వహించే 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని ట్రెస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు అరవింద్ లు కోరారు. శనివారం టాలెంట్ టెస్ట్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యల పైన కొట్లాడం కాకుండా, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు నిర్వహించడం వల్ల వాళ్లలో ఉన్న భయాన్ని తొలగించే విధంగా ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ , నాయకులు రోహిత్, రాఘవ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగవాడ అభివృద్ధికి సహకరించాలి

- ఉప సర్పంచ్ ఆవేదన

నవతెలంగాణ-మిరుదొడ్డి



అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలోని దళితవాడను అభివృద్ధి చేయాలని మోతే ఉపసర్పంచ్ మానస, వార్డు సభ్యులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అక్బర్ పేట మండలంలోని మోతే గ్రామంలో సీసీ రోడ్లు, బైపాస్ రోడ్డు మట్టి రోడ్డు నిర్మాణం మొదలుపెట్టి నాలుగు సంవత్సరాలు అవుతుందన్నారు. ఇప్పటికీ దళితవాడను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దళితవాడ పూర్తిగా అధ్వానంగా మారినా సంబంధిత ప్రజాప్రతితులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన చేశారు.. దా నిని వెంటనే నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మానస రంజిత్, వార్డ్ సభ్యులు మాయస చంద్రం, భూపాల్ మహేష్, ప్రభాకర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

- ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



పేద ప్రజల పక్షపాతి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్‌తో కలసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ పడుచుల పెళ్ళిళ్ల కోసం కళ్యాణ లక్ష్మీ, షాదిముభారక్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, తహశీల్దారు భాగ్య రేఖ, సర్పంచులు మొండి బాగ్యబిక్షపతి, పుట్ట మంజుల నర్సింలు, చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, మాదరి గాయత్రి బాలనర్సయ్య, గజ్వేల్ ఆత్మ కమిటి చైర్మన్ ఊడేం కృష్ణారెడ్డి, మర్కుక్ ఎంపీటీసీ సాయి చైతన్య శంకర్ రెడ్డి, ఆర్ఐలు హరిశ్, నర్సింలు, ఉపసర్పంచ్ పత్తి అంజనేయులు, లబ్ధిదారులు, తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం ఆరేపల్లి మండల పరిషత్ ఉన్నంత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాధికారిగా నికిత, మండల విద్యాధికారిగా వైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా ఈశ్వర్, ఉపాధ్యాయులుగా అయేషా, జస్వంత్, ఇలియాజ్, సుభాన్, అక్షిత, జస్వంత్ తదితర విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలను పోషించి శభాష్ అనిపించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సునీల్ కుమార్, ప్రభావతి, సుజాత, రజని తదితరులు పర్యవేక్షించారు.

సెల్ఫ్‌డిఫెన్స్ విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-మిరుదొడ్డి


వీరారెడ్డిపల్లి గ్రామం చార్వాక మోడల్ స్కూల్‌లో కరాటే సెల్ఫ్ డిఫెన్స్‌పై విద్యార్థులచే ర్యాలీ నిర్వమించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చార్వాక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధర్మారం కుమార్ మాట్లాడుతూ విద్యతోపాటు కరాటే, యోగా, సెల్ఫ్ డిఫెన్స్‌పై ప్రత్యేక శిక్షనిస్తూ వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయట కు తీయడానికి ఒక గొప్ప అవకాశమన్నారు. పిల్లలు ఆత్మ స్థైర్యంగా ఉండడానికి అమ్మాయిల ఆత్మ రక్షణ కోసం తనను తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ ఉపయోగపడుతుందన్నారు. కరాటే వల్ల పిల్లలలో నాయకత్వ లక్షణాలు బయటకు వచ్చే అవకాశాలుంటాయన్నారు. ఆత్మీయ బంధం అంతరించిపోతుందని, అందరిని మమేకం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. యోగా వల్ల మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్లచే బహుమతుల ప్రధానోత్సవం చేశారు. కరాటే మాస్టర్ విశాల్‌ను స్కూల్ యాజమాన్యం శాలువాతో సన్మానించారు వివిధ గ్రామాల నుంచి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు రాజు, పద్మ, విశాల్, మౌనిక, శ్యామ్, వాణి, శ్రీలత, సంతోషి ఆగరి తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ - సిద్దిపేట

ప్రీతి ఆత్మహత్యా యత్నం చేసుకోవడానికి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గాడిపల్లి అరుణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు, బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి ఆదేశాలతో సిద్దిపెట మహిళా మోర్చా ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ బొమ్మగొని పద్మ, లక్ష్మి, విజయ, లక్ష్మి, కాలేజీ విద్యార్థీనీలు పాల్గొన్నారు.



జర్నలిస్టుల కంటి వెలుగు శిబిరం విజయవంతం



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కోసం శనివారం ప్రత్యేకంగా నిర్వహించిన కంటి వెలుగు శిబిరం విజయవంతమైందని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. సంగారెడ్డిలోని సెయింట్ ఆంటోని డిగ్రీ కళాశాలలో సంగారెడ్డి జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరంలో 199 మంది కంటి పరీక్షలు చేసుకున్నారన్నారు. జర్నలిస్టులు తమ కుటుంబ సభ్యులతో పాటు అత్యంత ఉత్సాహంగా కంటి పరీక్షలు చేసుకున్నారన్నారు.కంటి పరీక్షలు చేసుకున్న 199 మందిలో 43 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇచ్చామని, 32 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేసినట్లు తెలిపారు. 16 మందికి సర్జరీ కోసం సిఫారసు చేసినట్లు తెలిపారు. 108 మందికి ఎలాంటి కంటి సమస్యలు లేనట్లు తేలిందన్నారు.

భక్తులకు అన్నదానం కోసం ఎమ్మెల్యే రూ.25 వేల సాయం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలం బొంతపల్లి గ్రామంలో గల శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం కోసం పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన వంతు సాయంగా 25 వేల ఆర్థిక సహాయం విరాళంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు బొంతపల్లి సర్పంచ్ నవీన శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్న పాపని కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, వార్డు సభ్యులు సురభి వినోద్ కుమార్ గౌడ్, రమేష్ అప్ప, అన్నారం ఇంచార్జ్ సర్పంచ్ మురళి, సంగం శేఖర్ గౌడ్, గుమ్మడిదల ఎంపిటిసి సంఘం రాజ్యలక్ష్మి, మల్లికార్జున స్వామి ఉత్సవ నిర్వాహకులు ఎల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష రూపాయల ఎల్‌ఓసి అందజేత



నవతెలంగాణ-రామచంద్రాపురం

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన శ్రీను గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయల ఎల్ఓసిని శనివారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాశమైలారం సర్పంచ్ పోచయ్యకు నివాళి



నవతెలంగాణ-పటాన్‌చెరు

అనారోగ్యంతో మృతి చెందిన పటాన్‌చెరు మండలం పాశమైలారం గ్రామ సర్పంచ్ ఎరుకల పోచయ్య పార్థీవదేహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శనివారం ఘన నివాళి అర్పించారు. గ్రామ అభివృద్ధికి పోచయ్య చేసిన సేవలను కొనియాడారు. పోచయ్య కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఉపసర్పంచ్ మోటే కృష్ణ యాదవ్, చందు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశల్లో టీపీసీసీ సురేశ్ షెట్కార్



నవతెలంగాణ-నారాయణఖేడ్

చత్తీస్‌ఘడ్‌లోని రాయపూర్‌లో కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశాలు జరుగుతున్న విషయం విధితమే. సమావేశాల్లో ఏఐసిసి కోఆప్షన్ సభ్యులు, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సురేష్ శెట్కార్ పాల్గొన్నారు.

కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వాటర్ బాటిల్స్ పంపిణీ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని చీలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ద్వితీయ శ్రేణి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ తన కుమారుడు ఋగ్వేద్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం మండలంలోని మల్లికార్జునపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, ఇతర వస్తు సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ చంద్రమౌళి, ప్రవీణ్ కుమార్,సృజనకుమారి తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై వెంకట్ రెడ్డి సూచించారు. పట్టణంలోని శ్రీ యువ చైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఓటిపి పంపినా.. ఎవరితోనూ షేర్ చేయకూడదని మరియు బ్లూ లింక్ పంపిన వాటిని ఓపెన్ చేయకూడదన్నారు. పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ పాల్గొన్నారు.

కోమటి చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు మినీట్యాంక్ బండ్‌లో గుర్తు తెలియని మృతదేహం లభించినట్లు వన్ టౌన్ సీఐ బిక్షపతి తెలిపారు. శనివారం కోమటి చెరువులో గుర్తు తెలియని శవం ఉందన్న స్థానికుల సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న వన్ టౌన్ పోలీసులు, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఆ శవం వద్ద అతనికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఆ వ్యక్తి వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుంది. ఐదున్నర అడుగుల ఎత్తు, గడ్డం ఉంటుంది. నల్ల షర్టు దానిపై పూల బొమ్మలు, నల్ల ప్యాంటు, బూట్లు ధరించి ఉన్నట్లు తెలిపారు. సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైందన్నారు. ఆ వ్యక్తి వివరాలు తెలిసినవారు సిద్దిపేట 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని కోరారు.

ఆర్బిఎల్ పరిశ్రమ కార్మిక గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూను గెలిపిద్దాం

- ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనం కోసం పోరాడుదాం
- సీఐటీయూ నక్షత్రం గుర్తు ఆవిష్కరించిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ- గజ్వేల్

రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమలో మార్చి 2న జరుగు కార్మిక సంఘ గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో పరిశ్రమ ఆవరణలో రానే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ ఎన్నికల గుర్తు నక్షత్రం గుర్తును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ నాయకత్వంలో రాణే బ్రేక్ లైనింగ్ పరిశ్రమలో మంచి వేతన ఒప్పందం, మెడిక్లెయిమ్ పాలసీలు, అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. కార్మికుల సంక్షేమం సీఐటీయూతో మాత్రమే సాధ్యమన్నారు. బీఎంఎస్ అధికారంలో ఉన్న కాలంలో కార్మికులను బలవంతంగా వీఆర్ఎస్ పెట్టించి పరిశ్రమ నుంచి బయటకు పంపించిన చరిత్ర ఉన్నదన్నారు. కార్మికులపై కక్ష సాధింపులకు పాల్పడుతూ పని ప్రదేశాలు మారుస్తూ కార్మికులందరినీ మానసిక వేధింపులకు పాల్పడడం జరిగిందన్నారు. పరిశ్రమలో మంచి ఉత్పత్తి సమయంలో వేతనాలు మెరుగు చేయకుండా యజమానులతో కుమ్మక్కై తక్కువ వేతన ఒప్పందం చేసి కార్మికులకు నష్ట చేశారన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేసి కుల మతాల పేరుతో చిచ్చుపెట్టే సంఘం బీఎంఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మంచి వేతన ఒప్పందం చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర సీఐటీయూకు ఉన్నదన్నారు. మార్చి 2న జరుగు కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో నక్షత్రం గుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిక్షపతి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బండ్ల స్వామి ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఆర్ నర్సింలు మల్లయ్య శివయ్య కుతుబుద్దీన్ రంగారెడ్డి రవి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పాత పద్ధతి ప్రకారమే ఇంటి పన్ను వసూలు చేయాలి

- మార్చి 6న మున్సిపల్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి
- జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో పాత పద్ధతి ప్రకారమే ఇంటి పన్నులు వసూలు చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. మార్చి 6న చేర్యాల మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవీగార్డెన్‌లో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల పట్టణ ప్రజల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పన్నులు పెంచాలి తప్ప ఇష్టా రాజ్యాంగ మున్సిపల్‌లో తీర్మానాలు చేసి పెంచే నిర్ణయం చేయడం సబాబు కాదన్నారు. ఇప్పటికే పేద మధ్యతరగతి సామాన్య ప్రజలు ఇంటి పన్నులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని పాత పద్ధతి ప్రకారమే పన్నులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట జేఏసీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్,సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, టీడీపీ అధికార ప్రతినిధి ఒగ్గు రాజు, ఎంఎస్పీ డివిజన్ ఇంచార్జి సనవాల ప్రసాద్, ఇంటి పన్ను బాధితుల సంఘం అధ్యక్షుడు బద్దిపడగ నర్సింహా రెడ్డి, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ,బీఎస్పీ మండల అధ్యక్షుడు బుట్టి భిక్షపతి,సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఉప్పల నాగరాజు, జేఏసీ నాయకులు బండి సుదర్శన్, బాల్ నర్సయ్య పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా అమీన్పూర్ మున్సిపాల్టీ అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.1.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని జయలక్ష్మి నగర్ కాలనీలో రూ.40 లక్షలతో సీసీరోడ్డు, గ్రీన్ ఫీల్డ్స్ కాలనీలో రూ.75 లక్షలతో సీసీ రోడ్డు, రెండో వార్డులో రూ.30 లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం రెండో వార్డులో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన పార్క్, రూ.30 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాలను ప్రారంభించారు. అనంతరం పెద్ద చెరువు కట్ట పై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రం ఆవిర్భంచిన తర్వాత అమీన్పూర్ గ్రామపంచాయతీని మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. అమీన్పూర్ అంటేనే మంచినీటి కొరతకు చిరునామాగా ఉండేదని, నేడు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కిందన్నారు. దీంతోపాటు రూ.18 కోట్లతో పెద్ద చెరువు నుండి హెచ్ఎంటి వరకు రహదారి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు చక్రపురి కాలనీలో రూ.11 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

స్థానికుల విజ్ఞప్తి మేరకు పెద్ద చెరువు కట్టను సుందరీకరణ చేయడంతో పాటు, అల్లూరి సీతారామరాజు, చత్రపతి శివాజీ విగ్రహాలను సొంత ఖర్చుతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతోపాటు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ ముఖద్వారంలో ఏర్పాటు చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీల వాసులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా రాచన్న స్వామి జాతర



నేడు బడంపేటకు మంత్రి హరీశ్‌రావు రాక..

మండలంలోని బడంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ రాచన్న స్వామి ఆలయ జాతరలో నేడు(ఆదివారం) ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పాల్గొంటారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే.నరసింహులు, ఆలయ కమిటీ చైర్మెన్ రాజుస్వామి తెలిపారు. ఉదయం 9 గంటలకు మంత్రి రానున్నారని.. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.

నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని బడంపేట గ్రామంలో గల శ్రీ రాజన్న స్వామి ఆలయ జాతర భాగంగా జరుగుతున్నది. శనివారం ఆలయానికి నాయకులు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ మొగిలి గుండ్ల జైపాల్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన్ను సర్పంచ్ సుధాకర్ సన్మానించారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. జాతర సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేయడం పట్ల సంతృప్తిగా ఉందని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్చేల్మా గ్రామ సర్పంచ్ మోగిలిగుండ్ల పాండురంగ రెడ్డి, బడం పేట గ్రామ సర్పంచ్ సుధాకర్, మల్చెల్మ సింగిల్ విండో చైర్మెన్ బుచ్చి రెడ్డి, రాజు స్వామి, జైపాల్ నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సెంట్రల్ యూనివర్సిటీలో ఎన్నికల సందర్భంగా ఓటమి భయంతో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన ఏబీవీపీ నాయకులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు ఉండగా.. విద్యార్థులందరూ ఐక్యమై ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తుంటే, ఇది ఓర్వలేని మతోన్మాద ఏబీవీపీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకుల పైన దాడి చేశారన్నారు. దీంతో పదిమంది విద్యార్థులు గాయపడ్డారన్నారు. దాడి చేసిన ఏబీవీపీ నాయకులను ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం వెంటనే కఠినంగా శిక్షించాలన్నారు. నాయకులు పుండ్లిక్, సతీష్, పాండు ఉన్నారు.

మధ్యాహ్న భోజన వర్కర్స్ మహాసభలను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. సంగారెడ్డి పట్టణంలోని టిఎన్జీవో భవన్లో జరగనున్న మహాసభల కరపత్రాన్ని శనివారం బిహెచ్ఇయల్ ఏఐటీయూసీ యూనియన్ ఆఫీసులో జిల్లా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సాయిలు, ప్రధాన కార్యదర్శులు బోయిని ప్రసాద్ ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న మూడో మహాసభను జయప్రదం చేసేందుకు మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్లు వందలాదిగా వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎన్నో ఏండ్లుగా మధ్యాహ్న భోజన వర్కర్లు శ్రమించి పనిచేస్తున్నప్పటికీ వారికి కనీస వేతనాలు ప్రభుత్వాలు ఇవ్వడం లేదని అన్నారు. లక్ష్మి మాధవి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు దాడుతుండగా బైక్ ఢీకొని వ్యక్తి మృతి

- మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కోహీర్

రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. మరో వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన దిగ్వాల్ గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్సై సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం లోని దిగ్వాల్ గ్రామానికి చెందిన చందే రాచయ్య (70) గ్రామ పంచాయతీలో లేబర్‌గా పని చేస్తున్నాడు. అయితే పని నిమిత్తం దిగ్వాల్ చౌరస్తా జాతీయ రహదారి 65 వద్ద రాచయ్య నడుచుకుంటూ రోడ్డు దాటుతుండగా జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న బైక్ ఆయన్ను బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలు కాగా.. ఆసుపత్రికి తరలిసుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. కాగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆయనను హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు.

ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కంగ్టి : అర్హులైన వారు ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కంగ్టి పంచాయతీ సెక్రటరీ సుభాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 55 ఏండ్లు నిండిన వారు అర్హులని.. ఆధార్, ఓటరుకార్డు, వికలాంగులైతే సదరం సర్టిఫికేట్, వితంతువైతే భర్తమరణం సర్టిఫికెట్, పట్టాపాస్ బుక్కు తీసుకుని మీసేవాలో ఈనెల28 తేదీలోపు దరకాస్తు చేసుకోవాలన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-జహీరాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో సన్‌రోహి వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలన్నారు. యువకుల శారీరధారు డ్యానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అలాగే క్రీడలతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయన్నారు. అనంతరం ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నీని ప్రారంభించారు. డాక్టర్ రవీందర్‌పాటిల్ మాట్లాడు తూ.. నేడు శారీరక శ్రమ లేకపోవడంతో ప్రజల్లో రకరకాల వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. అందుచేతనే తమ వైద్యశాల ఆధ్వర్యంలో మానసిక ఉల్లాసం కోసం ఫుట్బాల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నసీర్ బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు మిథున్ రాజ్, ఇజ్రాయిల్ బాబీ, సత్యం ముదిరాజ్, ముర్తుజా, యూనుస్, లావన్, ఉపేందర్, ఇర్శియా తదితరులు ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తే.. ఉన్నత స్థాయికి ఎదుగుతారు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గ్రామీణ క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం భానూరు గ్రామంలో మూడ్రోజులపాటు నిర్వహి స్తున్న శ్రీ సింగప్పగూడెం యాదగిరి మెమోరియల్ కబడ్డీ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మధు మాట్లాడుతూ.. క్రీడాకారుల అభివృద్ధి కోసం, వారి అభ్యున్నతికి తాను ముందుండి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో గెలుపొందిన విజేతలకు రూ.1లక్ష, రన్నర్‌కు 70 వేలు, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి 30 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే బెస్ట్ ఆల్‌రౌండర్ 10 వేలు, రైడర్ 5 వేలు, డిఫెండర్ 5 వేలు చొప్పున అందిస్తున్నారు. వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన వసతి కల్పించడం జరిగిందని నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుప్పాలగూడెం శ్రీనివాస్, ఎంపిటిసి యాదగిరి, వార్డు సభ్యులు స్వర్ణరవి, సరిత సామయ్య, అనిత శ్రీనివాస్, బిక్షపతి, వెంకటేశ్, అజీజ్, శివకుమార్, శ్రీనివాస్, సూర్యటీమ్ విఠల్, అంబేద్కర్ టీమ్ భాస్కర్, తెలంగాణ కబడ్డీ క్రీడాకారులు కుమ్మరి శివ తదితరులు పాల్గొన్నారు.

నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-పుల్కల్

మండల కేంద్రంలో మంచినీటి నూతన ట్యాంకుల నిర్మాణానికి మండల అధ్యక్షురాలు చైతన్య విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పుల్కల్ మండల కేంద్రంలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల మంచినీటి నూతన ట్యాంకును, అలాగే మండల పరిధిలోని కోడూరులో 60 వేల లీటర్ల సామర్థ్యం గల నూతన మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహాయ సహకారాలతో మంజూరు చేశారన్నారు. ఏ ఒక్క గ్రామంలో కూడా త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకూడదు అనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సర్పంచ్ శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ నర్సింలు, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, కోడూరు గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, మిషన్ భగీరథ ఏఈ ప్రసాద్, పుల్కల్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం



నవతెలంగాణ-పుల్కల్

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరం లాంటిదని బీఆర్ఎస్ పుల్కల్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్ అన్నారు పుల్కల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సాబెర్ కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో గాయపడి ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. కాగా సాబేర్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.36 వేల మంజూరు కాగా.. అందుకు సంబంధించిన చెక్కును శనివారం విజయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి తమ ఆందోళన ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి చెక్కులు మంజూరు అయ్యేలా కృషి చేస్తున్నారన్నారు. పుల్కల్ ఎంపిటిసి శ్రీనివాస్ చారి, గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముదిరాజు భవన భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



నవతెలంగాణ-జోగిపేట

వట్‌పల్లి మండలం ఖదిరాబాద్ గ్రామంలో నేడు జరగనున్న ముదిరాజ్ సంఘం భవన నిర్మాణం భూమి పూజ కార్యక్రమం, ముదిరాజ్ సంఘం గ్రామ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమాలను జయప్రదం చేయాలని జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్, అందోల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం కన్వీనర్ డి. నాగభూషణం, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చాపల వెంకటేశంలు పిలుపునిచ్చారు. శనివారం ఆయన జోగిపేటలో విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు పి. నారాయణ, సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పులిమామిడి రాజు లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. ముదిరాజ్ బంధువులు, జిల్లా ముదిరాజ్ నాయకులు, అందొలు నియోజకవర్గం ముదిరాజ్ నాయకులు అందరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

నీలం మధు యువసేనలో చేరికలు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలం నర్రిగూడ గ్రామానికి చెందిన పలువురు మైనార్టీ సోదరులు శనివారం నీలం మదు ముదిరాజ్ యువసేనలో జిన్నారం మాజీ ఎంపీటీసీ పొట్టి భాస్కర్ ఆధ్వర్యంలో చేరారు. ఈ మేరకు వారిని శాలువాలతో సత్కరించి పటాన్ చేరు నియోజకవర్గం నేత నీలం మధు ముదిరాజ్ ఆహ్వానించారు. సామాజిక సేవ కార్యక్రమంతో పాటుగా యువత రాజకీయాల వైపు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్,నీలం సత్యనారాయణ, నీలం రాము, వీర్నాల సత్యనారాయణ,అంబటి కృష్ణ, జంగోని దుర్గయ్య, ఎండి సాజిద్, ఇర్ఫన్, ముర్తుజ, జావెద్, వాజిద్, నజీర్, ఆరిఫ్, మజీద్,ఇస్మైల్, వసిమ్,సాయి రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి



నవతెలంగాణ - సిద్దిపేట : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ స్వాతి రెడ్డి విద్యార్థులకు సూచించారు. లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బీసీ స్టడీ సర్కిల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే చట్టాలను వివరించారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ కృష్ణ చైతన్య, స్వర్డ్ ప్రతినిధి శివకుమారి, పోలీస్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.